జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 13 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 128 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: అష్టమి - 12:24:15 వరకు నక్షత్రంరేవతి - 16:01:03 వరకు కరణంకౌలవ - 12:24:15 వరకు, తైతిల - 23:37:15 వరకు పక్షంకృష్ణ యోగంఅతిగణ్డ - 12:37:21 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేడు పార్టీ ఎంపీలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



నేడు కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధుల సాధనపై దిశానిర్దేశం చేయనున్నారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్ర అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై సమీక్ష చేయనున్నారు.

## నేడు టీజీ టెట్ ఫలితాలు విడుదల

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసిన లక్షల మంది అభ్యర్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జూన్ టెట్ పరీక్షల ఫలితాలు ఈ రోజు (జులై 13) మధ్యాహ్నం 2:30 గంటలకు అధికారికంగా విడుదల కానున్నాయి. 'ది హిందూ' పత్రిక కథనం ప్రకారం, హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు ఈ ఫలితాలను లాంఛనంగా విడుదల చేయనున్నారు. ఈ ఏడాది టెట్

మిగతా 2లో..

## బ్యాంకాక్ పబ్‌లో భారీ అగ్ని ప్రమాదం

- 27 మంది మృతి, 60మందికిపైగా గాయాలు
- మృతుల్లో 18 మంది మహిళలు మృతి
- గాయపడ్డ వారిలో 22 మంది విషమ పరిస్థితి
- పూర్తిగా మంటల్లో చిక్కుకున్న భవనం
- ముమ్మరంగా సాగుతున్న సహాయ చర్యలు



థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోని చాటుచాక్ జిల్లాలోని నా లాడ్‌ప్రావ్‌పబ్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కనీసం 27 మంది మృతి చెందారు. ఈ సంఘటన జూలై 13 రాత్రి సుమారు 11:57 గంటలకు జరిగింది. మంటలు వేగంగా వ్యాపించి, భవనం మొత్తం మంటల్లో చిక్కుకుంది. థాయిలాండ్ ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ స్వయంగా ఘటనా స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ మాట్లాడుతూ, "ప్రస్తుతం 27 మంది మృతదేహాలను బయటకు తీసుకువచ్చాం. మిగిలిన వారిని ఆసుపత్రులకు తరలించం" అని తెలిపారు. అగ్ని కారణాలు ఇంకా దర్యాప్తు చేస్తున్నామనీ, ఇది థాయిలాండ్

మిగతా 12లో..



# సరిహద్దు గ్రామాల్లో సర్.. గందరగోళం

- మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రారంభం
- ఏకకాలంలో ప్రారంభించడంతో గందరగోళం
- 15 గ్రామాలలో ఓటరు ఫారాలు మహా బీఎల్‌ఓలు అందజేత
- తిరిగి అవే గ్రామాల్లో తెలంగాణ బీఎల్‌ఓలు అందజేత
- ఏ రాష్ట్రానికి ఓటు వేయాలనే దానిపై ఓటర్ల అనిశ్చితి
- చట్టపరమైన సమస్యలను సృష్టిస్తున్న సర్ ప్రక్రియ

మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులో ఉన్న 15 గ్రామాల్లో తీవ్రమైన, గందరగోళ పరిస్థితి నెలకొంది. భారత ఎన్నికల సంఘం చేప్టిన ప్రత్యేక ఓటరు సమీక్షని మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలు ఏకకాలంలో ప్రారంభించాయి. దీంతో గ్రామస్తుల్లో గందరగోళం నెలకొంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని పరందోలి గ్రామ పంచాయతీ ప్రాంతంలోని 15 గ్రామాలలో ఓటరు ఫారాలను ఇటీవలే మహారాష్ట్రకు చెందిన బీఎల్‌ఓలు ఆన్‌లైన్‌లో నింపి సమర్పించారు. అయితే, ఇప్పుడు తెలంగాణ అధికారులు, బీఎల్‌ఓలు కూడా ఈ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎస్‌ఐఆర్ ఫారాలను తిరిగి నింపుతున్నారు. అక్కడి గ్రామస్తులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు."

మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులో ఉన్న 15 గ్రామాల్లో తీవ్రమైన, గందరగోళ పరిస్థితి నెలకొంది. భారత ఎన్నికల సంఘం చేప్టిన ప్రత్యేక ఓటరు సమీక్షని మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలు ఏకకాలంలో ప్రారంభించాయి. దీంతో గ్రామస్తుల్లో గందరగోళం నెలకొంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని పరందోలి గ్రామ పంచాయతీ ప్రాంతంలోని 15 గ్రామాలలో ఓటరు ఫారాలను ఇటీవలే మహారాష్ట్రకు చెందిన బీఎల్‌ఓలు ఆన్‌లైన్‌లో నింపి సమర్పించారు. అయితే, ఇప్పుడు తెలంగాణ అధికారులు, బీఎల్‌ఓలు కూడా ఈ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎస్‌ఐఆర్ ఫారాలను తిరిగి నింపుతున్నారు. అక్కడి గ్రామస్తులు వెంటనే

మిగతా 2లో..



# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

- కాళేశ్వరం పునరుద్ధరణను గాలికి వదిలేసింది
- సీఎం రేవంత్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- గోదావరి జలాలను సముద్రం పాలు చేస్తోంది
- బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శలు
- సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ బాస్ బహిరంగ లేఖ



కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగం విషయంలో ఇప్పటివరకూ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీగా ఉన్న వివాదంలోకి బీజేపీ ఎంట్రీ ఇచ్చింది. ప్రాజెక్టు పనికొస్తుందని బీఆర్ఎస్ చెబుతుంటే, నీళ్లు నింపితే 40 ఊర్లు కొట్టుకుపోతాయని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. అయితే కాళేశ్వరం పునరుద్ధరణ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు విమర్శించారు. ఎడీఎస్ఎ రిపోర్ట్ ఇచ్చినా.. బ్యారేజీల పునరుద్ధరణ పనులను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా

మిగతా 12లో..

# రైతులకు నీళ్లు ఇవ్వాలన్న సోయి లేదు

- షాబాద్ ఉన్మాదికి సీఎంకు తేడా లేదు
- ఇరిగేషన్ శాఖపై కనీస అవగాహనా లేదు
- రేవంత్ లో సైకో తరహా ప్రవర్తన కనిపిస్తోంది
- హిట్లర్ లానే హింసను ప్రేరేపించే హంతక భాష
- మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు



ఇరిగేషన్ శాఖపై కనీస అవగాహనా లేని సీఎం రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడి నవ్వులపాలు అయ్యారని బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ గేట్లు మూయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోయవచ్చునని రిటైర్డ్ ఇంజినీర్లు చెప్పినా సీఎంకు సోయి రాలేదంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్ రెడ్డితో ఎవరూ పోటీ పడలేరని, ఆయన మాటలు వింటుంటే ఒక సైకో తరహా

మిగతా 12లో..



## టీజీ20 లీగ్ తొలి సీజన్ ఛాంపియన్‌గా హైదరాబాద్

**ఖమ్మం ఏసెస్ జట్టుపై ఈ-ఛాంపియన్స్ గెలుపు**

**6 వికెట్ల తేడాతో ఖమ్మం ఏసెస్ జట్టుపై విక్టరీ**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక క్రికెట్ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలనే ఉన్నత లక్ష్యంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'టీజీ20 లీగ్' క్రికెట్ టోర్నమెంట్ తొలి సీజన్ ఎంతో అట్టహాసంగా ముగిసింది. క్రికెట్ అభిమానుల భారీ అంచనాల మధ్య జరిగిన ఈ మెగా టోర్నమెంట్‌లో అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని, నిలకడైన ప్రదర్శనను కనబరిచిన 'హైదరాబాద్ ఈ ఛాంపియన్స్' జట్టు ఫైనల్‌లో ఘన విజయం సాధించి టీజీ20 హిస్టరీలో మొదటి టైటిల్‌ను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఈ కీలకమైన ఫైనల్ మ్యాచ్‌కు


మిగతా 2లో..

## ఉన్మాది కోసం గాలింపు చర్యలు

- 10 పోలీస్ బృందాలతో గాలింపు
- షాబాద్ హత్యల కేసులో దర్యాప్తు
- ఉరితీయాలని స్థానికుల డిమాండ్

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని దారుణంగా హత్య చేసిన నిందితుడు రాజ్‌కుమార్ ఇంకా దొరకలేదు. ముందు ఆత్మహత్య చేసుకున్నాడని భావించినా.. అతడు తప్పించుకు పారిపోయినట్లు గుర్తించారు అతడి కోసం 10 పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. పోక్సో కేసు

మిగతా 2లో..



ఇరాన్‌పై అమెరికా

# భీకర దాడులు

- హర్మూజ్ మూసివేతపై ఆగ్రహం
- సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు
- పశ్చిమాసియాలో పెరిగిన ఉద్రిక్తత

అమెరికా, ఇరాన్ల మధ్య ఉద్రిక్తత ప్రమాదకరంగా మారుతోంది. ఇదివరకే ఇరుదేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం ముగిసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. మరోసారి ఇరాన్ ప్రతినిధులతో శాంతి చర్చలు జరిపేది లేదని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధిలో ఒక కంటైనర్ నౌకపై దాడి తర్వాత, అమెరికా ఒకే వారంలో మూడోసారి ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడి చేసింది.

మిగతా 2లో..

## భగ్గుమంటున్న చికెన్, కోడి గుడ్ల ధరలు!

**340కు చేరిన చికెన్ ధర**



తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు, కోడి గుడ్ల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. కేవలం రెండు వారాల వ్యవధిలోనే ధరలు అమాంతం ఆకాశానికి ఎగబాకాయి. మార్కెట్లో డిమాండ్ అధికంగా ఉండటం, అందుకు తగిన విధంగా సరఫరా లేకపోవడంతో ధరలకు రెక్కలు వచ్చాయి. కిలో చికెన్ ధర ఏకంగా రూ.340కి చేరింది. ఇక ఒక్కో కోడిగుడ్డు ధర రూ.8 దాటింది. ఈ రోజు ఆదివారం కావడంతో చికెన్ షాపులు వెలవెల బోతున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యులకు ఆదివారం చికెన్ ముక్క కొనలేని స్థితి

మిగతా 2లో..

# రక్షణ రంగంలో కేంద్రం ముందడుగు



- క్షిపణుల తయారీపై ప్రత్యేక దృష్టి
- తయారీకి ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్

దేశ రక్షణ రంగంలో మరో కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితమైన క్షిపణుల తయారీలో ఇకపై ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా భారత రక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్, దేశ సాయుధ బలగాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని

మిగతా 2లో..

# సంపాదకీయం

## మళ్లీ మొదటికొచ్చిన పశ్చిమాసియా !

ట్రంప్ ప్రపంచానికి పట్టిన పీడలాగా తయారయ్యాడు. అటు దేశ ప్రజలకు, ఇటు ప్రపంచ ప్రజలకు ఎప్పుడీ పీడ విరగడ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. శాంతి చర్చల అనంతరం ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడంతో పశ్చిమాసియాను మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు, చర్యలకు పొంతన లేకుండ ఆపోయింది. దీంతో మళ్లీ యుద్ధం వస్తుందా అన్న భయంలో అనేక దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇకపోతే ఇటలీకూడ చేసుకున్న ఒప్పందాన్ని కూడా ట్రంప్ ఖాతరు చేయలేదు. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందానికి పురిట్లోనే గండిపడింది. శనివారం మొదలైన పరస్పర దాడులు ఆదివారం మరింత ఉధృతం కావడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చిందా అన్న ఆందోళన కలుగుతోంది. దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీద లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ కూడా అంతేదీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రయాణిస్తోందంటూ ఎవర్ లిఫ్ట్ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందంటూ.. శనివారం హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఇరాన్‌లోని కిష్మ్ ద్వీపంపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీనితో గల్ఫ్‌లో అమెరికా స్థావరాలపై ఇరాన్ డ్రోన్లు క్షిపణులను ప్రయోగించింది. అమెరికా దాడులపై ఇరాన్ దీటుగా స్పందించింది. కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్‌లోని అలీ అల్ సలేం వైమానిక స్థావరం, బహ్రెయిన్ పోర్ట్ సల్మాన్ వద్ద ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరం సహా ఎనిమిది కీలక సైనిక కేంద్రాలను ధ్వంసం చేశామని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) పేర్కొంది. అమెరికా చేసే ఎలాంటి దాడులకైనా మా స్పందన అత్యంత విధ్వంసకరంగా ఉంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంవైపు వస్తున్న క్షిపణులు, డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా అడ్డుకుంటున్నామని కువైట్ ప్రకటించింది. అయితే హోర్ముజ్ జలసంధిలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ నౌక 'కిఱు'పై శనివారం రాత్రి దాడి జరిగింది. ఇది ఇరాన్ పనేనంటూ అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం తెల్లవారుజామున పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాన్ దీవి 'ఖేష్మ్'పై, హోర్ముజ్ జలసంధి సమీపతీరంలోని సిరిక్, బందర్ ఈ లెంగే నగరాల్లో 10 ప్రాంతాలపై భారీస్థాయిలో దాడులు చేసింది. ఇరాన్ నిఘా, కమ్యూనికేషన్ వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, సముద్ర మందుపాతరల నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. ఈ దాడులకు సంబంధించి 38 సెకన్ల వీడియోను విడుదల చేసింది. పరస్పర దాడు లు కొనసాగుతున్నా హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయని.. అమెరికా నౌకాదళం పూర్తి అప్రమత్తత ఉందని పేర్కొంది. అమెరికా, ఇరాన్ చర్చలకు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్.. తాజా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్ర యత్నాలు మొదలుపెట్టింది. దీనిపై పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరుదేశాల ప్రతినిధులను సంప్రదించారు. కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కోరారు. ఇక యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానాల చీఫ్ కాజా కల్లాస్, బహ్రెయిన్ విదేశాంగ మంత్రి రషీద్ కూడా ఇషాక్‌దార్‌తో మాట్లాడారు. కాగా కువైట్, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాల కూటమి 'గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)' ఖండించింది. వెంటనే దాడులు ఆపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా చేసే ప్రతీ దాడికీ తమ ప్రతిదాడి ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికాయే ఉల్లంఘిస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే శాంతి ఒప్పందం కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలన్నీ నిలిచిపోతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ నావికాదళ కమాండర్ ప్రకటన చేశారు. గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉ ల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇరాన్ మళ్లీ కాల్పు ల విరమణ ఒప్పందాన్ని ఉ ల్లంఘించడంతో మా సైన్యం దాడులు చేయాల్సి వచ్చింది. ఇరాన్ ఎప్పటికీ పాఠం నేర్చుకునేలా కనిపించడంలేదు. మా సహనానికి హద్దు అంటూ ఉంటుంది. అది దాటితే మేం సైన్యంతోనే పని పూర్తి చేయాల్సి వస్తుంది. ఇదే జరిగితే ఇక ఇరాన్ అనే దేశమే ఉండదని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.వివిధ దేశాలనుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల దరువైన ఎరువులు తీసుకొస్తున్న రెండు నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్షా' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి. ఇవిగాక మరో రెండు విదేశీ నౌకలు ఇదే మార్గంలో ప్రయాణించాయి. హోర్ముజ్ ద్వారా భారత్‌కు రావాల్సిన మరో 15కు పైగా నౌకలు తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి. వీటిలో భారతీయ జెండా గల 10 నౌకలు ఉ న్నాయి. వాటిలో నాలుగు ఎరువులు, మరొకటి ఇంధనాన్ని తీసుకురానున్నాయి. ఇప్పుడు ఉద్రిక్తతల కారణంగా పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన కలుగుతోంది.

## టీజీ20 లీగ్ తొలి సీజన్ ఛాంపియన్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన అధికారిక వివరాల ప్రకారం, టోర్నీ ఆసాంతం బలమైన జట్టుగా పేరు తెచ్చుకున్న ఖమ్మం ఏసెస్ జట్టుపై హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ సగర్వంగా 6 వికెట్ల తేడాతో గెలుపొంది మొదటి టీజీ20 కప్‌ను ముద్దాడిందని ఈనాడు రిపోర్ట్ చేసింది. ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగుతుందని అందరూ ఊహించినట్టుగానే సాగింది. మ్యాచ్ ప్రారంభంలో, టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్న ఖమ్మం ఏసెస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఈ కీలక ఇన్నింగ్స్‌లో ఖమ్మం బ్యాటర్ మికిల్ జైస్వాల్ తన పవర్ హిట్టింగ్‌తో ఆకట్టుకున్నాడు. అతడు కేవలం 39 బంతుల్లో 4 అద్భుతమైన షాట్లు, 4 భారీ సిక్సర్లతో 65 పరుగులు సాధించి జట్టుకు గౌరవప్రదమైన పోరాడే స్కోరును అందించాడు. మిగతా బ్యాటర్లలో హిమతేజ (31), విద్యానంద రెడ్డి (20 నాటౌట్), ప్రతీక్ రెడ్డి (15) పర్వాలేదనిపించారు. ఇక హైదరాబాద్ బౌలర్ల విషయానికొస్తే, ఫైనల్ మ్యాచ్‌కి తగ్గట్టుగానే కట్టుదిట్టమైన బౌలింగ్ చేశారు.

ముఖ్యంగా స్పిన్నర్ యశ్వీర్ గౌడ్ కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు తీసి ఖమ్మం బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చాడు. అలాగే దేవ్ మెహతా, అజయ్ గౌడ్ చెరో రెండు వికెట్లు తీయగా, అఖిల్ రాథోడ్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ తర్వాత 158 పరుగుల లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఆడి 17.4 ఓవర్లలోనే కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఆరంభంలో ఓపెనర్ సాయివికాస్ (4) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరినప్పటికీ, కెప్టెన్ అభిరథ్ రెడ్డి తన బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అతడు 30 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్సర్‌తో 48 పరుగులు చేయగా, షణ్ముఖ అశ్విన్ 21 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 పరుగులు చేశాడు. వీరు ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 63 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేశారు.ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన వైష్ణవ్ రెడ్డి 28 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్ల సాయంతో 41 పరుగులు చేసి వికెట్ పడకుండా అజేయంగా నిలిచి జట్టును సునాయాసంగా విజయం తీరాలకు చేర్చాడు. ప్రణవ్ వర్మ.. 16 బంతుల్లో 19 రన్స్ చేసి, నాటౌట్‌గా నిలిచి.. అతనికి చక్కటి సహకారం అందించి మ్యాచ్‌ను ముగించాడు. ఖమ్మం బౌలర్లలో హర్షిత్ సాయి, విద్యానందరెడ్డి, వేద్‌రెడ్డి, షేక్ అజర్ తలో వికెట్ పడగొట్టారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత బౌలింగ్ కనబరిచి హైదరాబాద్ విజయానికి పునాది వేసిన స్పిన్నర్ యశ్వీర్ గౌడ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఘనంగా ఎంపికయ్యాడు. ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి భారీ స్థాయిలో అవార్డులు అందజేశారు. హైదరాబాద్ జట్టు కెప్టెన్ అభిరథ్ రెడ్డి టోర్నీలో అసాధారణ ఫామ్‌తో ఏకంగా 541 పరుగులు సాధించి 'ఆరెంజ్ క్యాప్'తో పాటు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' పురస్కారాన్ని దక్కించుకున్నాడు. ఈ సీజన్‌లో అతను ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు సాధించడంతో పాటు అత్యధికంగా 58 ఫోర్లు, 33 సిక్సర్లు బాదాడు. అత్యధిక వికెట్లు (21) పడగొట్టిన హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ అజయ్ దేవ్ గౌడ్ 'పర్పుల్ క్యాప్' సొంతం చేసుకున్నాడు.

## సరిహద్దు గ్రామాల్లో సర్..

# గందరగోళం

మొదటిపేజీ తరువాయి..

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. రెండు రాష్ట్రాలకు వేర్వేరు ఓటర్ల జాబితాలు ఉన్నందున, రెండు రాష్ట్రాల్లోనూ నమోదు చేసుకోవడం సాధ్యమని, దీనివల్ల వారు రెండు రాష్ట్రాల్లోని ప్రభుత్వ పథకాల లబ్ధి పొందగలరని




చూస్తున్నారు. అయితే, ఇది సాంకేతికంగా, చట్టపరంగా సరికాదని స్థానికంగా ఉన్న కొంతమంది పౌరులు అంటున్నారు. అక్కడి స్థానికుడైన ముకద్దంగూడ గ్రామానికి చెందిన రణ్వీర్ రాందాస్ కథనం ప్రకారం, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గతంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్ హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంది. అందువల్ల, ఈ గ్రామాలపై తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి చట్టపరమైన అధికారం లేదు. ఒక ఓటరు ఒకే సమయంలో రెండు చోట్ల ఎలా ఉండగలడు? ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో జరుగుతున్న ఈ గందరగోళాన్ని ఆపాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయని వాపోతున్నారు.

అసలు ఈ ప్రక్రియ సాధ్యమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో, ఒకే ఓటరు పేరు రెండు చోట్ల ఉ ండటం చట్టపరమైన సమస్యలను సృష్టిస్తుంది. వివాదాస్పద సరిహద్దు ప్రాంతాల్లోని ఓటర్లు ఏ రాష్ట్రానికి ఓటు వేయాలనే దానిపై అనిశ్చితి నెలకొంది. ఈ తీవ్రమైన విషయాన్ని జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కరించాలని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తన అధికారిక వైఖరిని స్పష్టం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. 15 గ్రామాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సరిహద్దు వివాదానికి శాశ్వత పరిష్కారం చూపించాలని, ఈ ప్రాంతాన్ని మహారాష్ట్రలో అంతర్భాగంగా భావించి ఇక్కడి పౌరులకు భద్రత, భరోసా కల్పించాలని డిమాండ్లు ఊపందుకుంటున్నాయి. తాము అనుకుంటున్న చంద్రపూర్ జిల్లా జీవితి తాలూకాలోని 15 వివాదాస్పద గ్రామాల విషయమై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే అధ్యక్షతన విధాన భవన్‌లో రెండు సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో, ఆ 15 వివాదాస్పద గ్రామాలు మహారాష్ట్రకు చెందినవని వారు పేర్కొన్నారు. గత వారం రోజుల క్రితం సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ను కలిసి వినతి పత్రం సమర్పించామన్నారు. అయితే, ప్రస్తుతం ఈ వివాదాస్పద గ్రామాల్లో రెండు రాష్ట్రాలూ ఎస్ఐఆర్ ఫారాలను దాఖలు చేస్తుండటంతో, పౌరులలో గందరగోళం నెలకొంది.

## ఇరాన్‌పై అమెరికా

# భీకర దాడులు



మొదటిపేజీ తరువాయి..

అమెరికా దాడులకు ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటోంది. గల్ఫ్ ప్రాంతంలోని పలు దేశాలలో ఉన్న అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ ప్రయోగిస్తున్నట్లు క్లెయిమ్ చేసింది. దీనితో ఆ ప్రాంతం అంతటా హై అలర్ట్ ప్రకటించారు. హర్మూజ్ జలసంధి మరోసారి మూసివేయడంతో చమురు రవాణాకు ఆటంకం తలెత్తుతోంది.అమెరికన్ సెంట్రల్ కమాండ్ ప్రకారం, హర్మూజ్ జలసంధి గుండా వెళుతున్న సైప్రస్ జెండా కలిగిన కంటైనర్ నౌక పై ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ దాడి చేసింది. ఈ దాడితో నౌకలో మంటలు చెలరేగగా, ఇంజన్ రూమ్ తీవ్రంగా దెబ్బతింది. ఈ దాడిలో ఒక క్రూ మెంబర్ అదృశ్యమయ్యాడు. బ్రిటన్ సముద్ర భద్రతా సంస్థ ప్రకారం, మిగిలిన సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా ఇరాన్‌పై సరికొత్త వైమానిక దాడులు మొదలుపెట్టింది. అమెరికా ప్రకారం, తాజా దాడిలో భాగంగా ఇరాన్‌కు చెందిన 140 కంటే ఎక్కువ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నారు. హర్మూజ్ గుండా వెళ్లే వాణిజ్య నౌకలు, నావికులకు భద్రతను కల్పించడమే ఈ దాడుల ముఖ్య ఉద్దేశ్యమని అమెరికా పేర్కొంది. అమెరికా దాడుల తర్వాత ఇరాన్ ప్రతీకార దాడులకు దిగినట్లు క్లెయిమ్ చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ మిసైల్, డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. బహ్రెయిన్‌లో ఎయిర్ రైడ్ సైరన్లు మోగాయి. కాగా ఖతార్ ప్రజలను సురక్షిత ప్రాంతాలలో ఉ ండవలసిందిగా ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఒమన్ దుక్మ్ పోర్ట్ వద్ద కూడా దాడి జరిగినట్లు కథనాలు వస్తున్నాయి. జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్ వద్ద ఉన్న అమెరికన్ సైనిక స్థావరాలపై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు క్లెయిమ్ చేసింది. ఆ సంస్థ ప్రకారం, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, డ్రోన్ హ్యాంగర్‌లను లక్ష్యంగా చేసుకున్నారు. అయితే కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై కూడా దాడులు చేసినట్లు ఇరాన్ క్లెయిమ్ చేసింది. గడిచిన 3 రోజులలో తాము ఇరాన్‌కు చెందిన 300 కంటే ఎక్కువ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు అమెరికా పేర్కొంది. మరోవైపు ఇరాన్ మీడియా ప్రకారం, హోర్మోజ్గాన్, బుషెహర్ ప్రాంతంలోని పలు ప్రాంతాలలో వరుస పేలుళ్లు సంభవించాయి. ప్రస్తుతానికి ఎలాంటి భారీ నష్టం లేదా ప్రాణనష్టం జరిగినట్లు అధికారికంగా ధృవీకరించలేదు. కానీ పశ్చిమాసియాలో పరిస్థితులు అత్యంత ఉద్రిక్తంగా మారాయి.

## రక్షణ రంగంలో కేంద్రం

# ముందడుగు



మొదటిపేజీ తరువాయి..

ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యతో స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం పెరగడంతో పాటు రక్షణ ఎగుమతులు కూడా మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని క్రమంగా పెంచుతోంది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకాదళానికి అవసరమైన పరికరాల తయారీలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించింది. ఇప్పుడు అత్యంత వ్యూహాత్మకంగా భావించే క్షిపణుల తయారీలోనూ ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)పై ఉన్న ఉత్పత్తి భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత సాయుధ బలగాలతో పాటు మిత్రదేశాల నుంచి కూడా స్వదేశీ రక్షణ ఉత్పత్తులకు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. అయితే ఆ అవసరాలన్నింటినీ ఒక్క బీడీఎల్ మాత్రమే తీర్చడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ కంపెనీలను కూడా తయారీ ప్రక్రియలో భాగం చేయాలని కేంద్రం ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. మొదటి దశలో గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీకి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఐకామ్, అదానీ గ్రూప్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. అస్త్ర మార్క్-2 క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. ఇది దృశ్య పరిధికి అవతల ఉన్న లక్ష్యాలను కూడా సమర్థంగా ఛేదించే సామర్థ్యాన్ని కలిగి ఉ ంది. చైనా అభివృద్ధి చేసి పాకిస్థాన్‌కు అందించిన ప్లా-15జు దీర్ఘశ్రేణి క్షిపణికి దీటుగా ఈ క్షిపణిని రూపొందించారు. భారత వైమానిక దళంలోని తేజస్ మార్క్-1ఏ, మిగ్-29, సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణిని అనుసంధానించనున్నారు. భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర క్షిపణిపై విదేశీ దేశాలు కూడా ఆసక్తి చూపుతున్నాయి. ఇండోనేసియా ఇప్పటికే ఈ క్షిపణిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో భవిష్యత్తులో రక్షణ ఎగుమతులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అస్త్ర మార్క్-2తో ప్రారంభమయ్యే ఈ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తర్వాత మరింత విస్తరించాలని కేంద్రం యోచిస్తోంది. రెండో దశలో ప్రళయ్ వంటి శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కూడా ప్రైవేట్ రంగానికి అవకాశం కల్పించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణి అత్యాధునిక సాంకేతికతతో రూపొందింది. డబుల్ ఇంజిన్ వ్యవస్థతో పనిచేసే ఈ క్షిపణి ధ్వని వేగానికి ఆరు రెట్లు అధిక వేగంతో ప్రయాణించి సుమారు 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. భవిష్యత్తులో భారత సైన్యానికి ఇది కీలక ఆయుధంగా మారనుంది. ప్రస్తుతం దేశ రక్షణ వ్యవస్థలో దీర్ఘశ్రేణి భూతల లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, నెక్స్ట్ జనరేషన్ బ్రహ్మోస్, 300 కిలోమీటర్ల పరిధి కలిగిన దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ పినాక వంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను కూడా భారత్ అభివృద్ధి చేస్తోంది. వీటితో పాటు ప్రళయ్ క్షిపణి కూడా భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఇటీవలి కాలంలో జరిగిన సైనిక పరిణామాలు కూడా క్షిపణుల ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చూపించాయి. ఆపరేషన్ సిందూర్‌తో పాటు ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో క్షిపణులు, డ్రోన్లు మౌలిక సదుపాయాలపై ఎంతటి ప్రభావం చూపగలవో ప్రపంచం గమనించింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం రక్షణతో పాటు దాడి చేసే సామర్థ్యాన్ని కూడా వేగంగా పెంచే చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన ఐదు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల్లో ఐదో వ్యవస్థ ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే దేశ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు మరో ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను ఆత్మాహుతి డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణుల దాడుల నుంచి రక్షించేందుకు రష్యాకు చెందిన పాంట్‌సిర్ గగనతల రక్షణ వ్యవస్థను కూడా వినియోగించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఫ్లైఓవర్ల కింద విద్యుత్ సబ్‌స్టేషన్లు

హైదరాబాద్ మహానగరంలోని ఫ్లైఓవర్ల కింద ఇప్పటివరకు అందమైన పూల మొక్కలు, ఆటస్థలాలు, వాహనాల పార్కింగ్‌లను మాత్రమే చూసిన నగరవాసులకు త్వరలో ఒక సరికొత్త సాంకేతిక మార్పు కనిపించనుంది. నగరంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి, స్థలాల కొరతను అధిగమించడానికి ఫ్లైఓవర్ల కింద 33/11కేవీ సామర్థ్యం గల సబ్‌స్టేషన్లను నిర్మించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ వినూత్న ప్రాజెక్టులో భాగంగా సిటీలోని వేర్వేరు పైవంతెనల కింద మొత్తం పది ఉపకేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ప్రాథమికంగా మూడు కీలకమైన ప్రాంతాలలో నిర్మాణ పనులు చేపట్టేందుకు అనువైన స్థలాలను అధికారులు ఇప్పటికే అధికారికంగా ఎంపిక చేశారు.నగరంలోని క్యూర్ పరిధిలోకి వచ్చే పది సర్కిళ్ల పరిధిలో ఇప్పటికే దాదాపు 450 వరకు విద్యుత్తు ఉపకేంద్రాలు నిరంతరాయంగా సేవలందిస్తున్నాయి. అయితే నగర శివార్లలో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు అవసరమైన ప్రభుత్వ స్థలాలు సులభంగానే దొరుకుతున్నప్పటికీ ప్రధాన నగరం, ఐటీ కారిడార్ పరిధిలో మాత్రం ఖాళీ స్థలాల తీవ్ర కొరత వేధిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇంధనశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి పాటిల్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వి.శివాజీ తదితర ఉన్నతాధికారులు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరం తీవ్రమైన స్థలాల కొరత ఉన్న 10 ప్రాంతాల్లోని పైవంతెనల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు జీహెచ్ఎంసీ యంత్రాంగం పూర్తి స్థాయిలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ ప్రణాళిక ప్రకారం.. ఐటీ కారిడార్‌లోని కొండాపూర్ ఫ్లైఓవర్ కింద పిల్లర్ నంబరు 2, 3 మధ్య ఒక ఉపకేంద్రాన్ని, అలాగే అదే ఫ్లైఓవర్ చివరన ఆర్టీవో కార్యాలయం వైపు ఉన్న పిల్లర్ నంబరు 59 నుంచి 61 మధ్య మరో ఉపకేంద్రాన్ని నిర్మించాలని నిర్ణయించారు. వీటితో పాటు నల్లగండ్ల ప్రాంతం కోసం గతంలో మంజూరైన ఉపకేంద్రాన్ని స్థల లభ్యత ఆధారంగా గచ్చిబౌలి ఫ్లైఓవర్ కింద నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన ఏడు సబ్‌స్టేషన్ల కోసం ఆపరేషన్ సర్కిల్స్ అధికారులతో కలిసి ఇంజినీర్లు అనువైన ఫ్లైఓవర్లను ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సబ్‌స్టేషన్లను అత్యాధునిక ఇండోర్ సబ్‌స్టేషన్ల మాదిరిగా పూర్తి రక్షణ గోడలతో నిర్మిస్తారు.

## నేడు టీజీ టెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

పరీక్షలను జూన్ 16 నుంచి జూన్ 22 వరకు అత్యంత పారదర్శకంగా, కఠిన నిబంధనల నడుమ ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,53,752 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాశారు. రికార్డు స్థాయిలో పరీక్షలు ముగిసిన కొన్ని రోజుల్లోనే విద్యాశాఖ తుది ఫలితాలను సిద్ధం చేయడం విశేషం. ఫలితాల వెల్లడికి సంబంధించిన సాంకేతిక ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలంటే కేటగిరీల వారీగా కనీస మార్కులు సాధించాల్సి ఉంటుంది.

## భగ్గుమంటున్న చికెన్, కోడి గుడ్ల ధరలు!

మొదటిపేజీ తరువాయి..

దాపురించింది.రెండు వారాల క్రితం కిలో చికెన్ రేటు రూ. 250 ఉంటే అది ఏకంగా రూ.110 పెరిగి రూ. 340కి చేరింది. మాంసాహార ప్రియులకు ఇది షాకింగ్ పరిణామమే. హోటళ్లు, గృహ అవసరాలకు చికెన్ కొనుగోలు చేసేవారు ధరలు చూసి లబోదిబోమంటున్నారు. వానాకాలం వచ్చిన చుట్టం చూపుగా వర్షాలు కురుస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండ తీవ్రత కారణంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తి భారీగా పడిపోయింది. మరోవైపు కోళ్ల ఫారంలలో దాణా ఖర్చులు పెరగడమే ఈ పరిస్థితులకు ప్రధాన కారమని వ్యాపారులు అంటున్నారు. మరో నెలన్నర వరకు ఇదే పరిస్థితి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ధరలు ఇలానే ఉంటే పూర్తిగా నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పెరిగిన ముడి సరుకులు, చికెన్, గుడ్ల ధరలతో హోటళ్లు, మెస్‌లలో భోజనం రేట్లు సైతం పెరుగుతున్నాయి. దీంతో బిర్యానీ, చికెన్ కర్రీ ఆర్డర్లు సగానికి తగ్గిపోయాయని హోటల్ యజమానులు చెబుతున్నారు. కోడిగుడ్ల ధరలు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. వారం క్రితం ఒక్కో గుడ్డు రూ.6 నుంచి రూ.7కి లభించగా.. ప్రస్తుతం ఒక్కో కోడిగుడ్డు ఏకంగా రూ.8.50కు చేరింది. ఫలితంగా రిటైల్ మార్కెట్లో డజను గుడ్ల ధర రూ.90కు చేరింది. చికెన్ రేట్లు పెరిగినప్పుడు కోడి గుడ్డుతో సరిపెట్టుకునే మధ్యతరగతి కామన్ పీపుల్ పప్పు, పచ్చళ్లతో సర్దుకుపోతున్నారు. అటు కూరగాయల ధరలు సైతం షాకిస్తున్నాయి. ఇక మధ్యతరగతి వాళ్లు ఏం తిని బతకాలి అనే పరిస్థితికి చేరుకున్నారు.

## ఉన్మాది కోసం గాలింపు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

పెట్టినందుకు కక్ష పెంచుకున్న నిందితుడు.. మైనర్ బాలిక, ఆమె తల్లి, నానమ్మతో పాటు తన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేశాడు. నందిగామ రైల్వే స్టేషన్ నుండి అతడు రైలెక్కి పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితుల బెదిరింపుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేసినందుకు గానూ షాబాద్ ఎస్సై రమేశ్‌ను కమిషనర్ సస్పెండ్ చేయగా.. నిందితుడిని ఉరితీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అయితే, నందిగామ సమీపంలో అతడి కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు, మొబైల్ లొకేషన్ కూడా అక్కడే నిలిచిపోయినట్లు గుర్తించారు. కారును అక్కడే వదిలివేసిన రాజ్‌కుమార్ నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిర్ధారణ అయింది. ప్రస్తుతం రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు.. అతడు ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకోవడానికి రైలు ఎక్కి పారిపోయాడనే స్పష్టతకు వచ్చారు.గతంలో బాలికను వేధించిన కేసులో పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన రాజ్‌కుమార్.. జైలు నుండి విడుదలయ్యాక కక్ష పెంచుకున్నాడు. శనివారం నేరుగా ఆ బాలిక ఇంటికి వెళ్లి ఆమెతో పాటు ఆమె తల్లి, నానమ్మలను అత్యంత దారుణంగా నరికి చంపాడు. అంతటితో ఆగకుండా.. భార్య, ఇద్దరు పిల్లలను సైతం దారుణంగా హతమార్చాడు. ఒకేసారి ఆరుగురిని పొట్టనబెట్టుకున్న ఈ దారుణ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కాగా, నిందితుడి నుంచి ప్రాణభయం ఉందని బాధితులు అనేకసార్లు మొరపెట్టుకున్నా స్థానిక పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ఘోరం జరిగిందని మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర



ఆందోళనకు దిగారు. బాధితుల ఫిర్యాదులపై అలసత్వం వహించినందుకు గానూ షాబాద్ ఎస్సై రమేశ్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ శనివారం ఆదేశాలు జారీ చేశారు.నిందితుడు రాజ్‌కుమార్ గత ఏడాది కాలంగా సదరు మైనర్ బాలికను తీవ్రంగా వేధిస్తుండటంతో.. వారి కుటుంబం తమ రక్షణ కోసం ఇంటి ముందు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకుంది. మే 16న బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు కాగా.. నిందితుడు అజ్ఞాతంలోకి వెళ్లాడు. జూన్ 12న ముందస్తు బెయిల్ వచ్చే వరకు పోలీసులు అతడిని పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జైలు నుండి వచ్చాక 'మీ అంతు చూస్తా' అని రాజ్‌కుమార్ బెదిరించగా.. ఆ విషయాన్ని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ దృష్టికి తీసుకెళ్లినా.. అతడే భయపడుతున్నాడు.. మీరేం కంగారు పడొద్దు అని తేలిగ్గా తీసిపడేశారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసుల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కారణంగానే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో పాటు నిందితుడి కుటుంబం కూడా బలవ్వాల్సి వచ్చిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై గవర్నర్‌కు బీజేపీ మైనారిటీ మోర్చా వినతి




**మంచిర్యాల, 12, జులై (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీజేపీ మైనారిటీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జగ్మోహన్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్లను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో జరిగిన తప్పిదాలు, మైనారిటీ వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంపై గవర్నర్‌కు వివరించారు. మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన కీలక హామీలు ఇప్పటికీ నెరవేరలేదని ప్రతినిధి బృందం ఆందోళన వ్యక్తం చేసింది. మైనారిటీ వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాలని గవర్నర్‌ను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన గవర్నర్, అందులో ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తామని తెలిపినట్లు బీజేపీ మైనారిటీ మోర్చా నాయకులు తెలిపారు. ఇందులో మంచిర్యాల జిల్లాకు చెందిన బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియాకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం

- ఆర్కే న్యూటెక్, ఆర్కే-6 భూగర్భ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్
-- సింగరేణికి దక్కిన గొప్ప గుర్తింపు
- ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్




**మంచిర్యాల, 12, జులై (ప్రజాజ్యోతి) :** కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ కోల్) నిర్వహించిన 2024-25 సంవత్సరానికి సంబంధించిన అత్యుత్తమ గనుల ఎంపికలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ మరియు ఆర్కే-6 భూగర్భ గనులు ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం సింగరేణి సంస్థకే కాకుండా శ్రీరాంపూర్ ఏరియాకు కూడా దక్కిన గొప్ప గౌరవమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశం లోజి.ఎం.మాట్లాడారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో ఈ రెండు గనులు ఎంపిక కావడం సింగరేణి పనితీరు, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ, ఆధునిక సాంకేతికతకు దేశవ్యాప్తంగా లభించిన విశిష్ట గుర్తింపని అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ కోల్ ప్రతి సంవత్సరం నిర్వహించే అత్యుత్తమ గనుల ఎంపిక ప్రక్రియలో 2024-25 సంవత్సరానికి దేశవ్యాప్తంగా మొత్తం 382 ప్రభుత్వ, ప్రైవేట్ భూగర్భ, ఉపరితల గనులు పోటీ పడగా, వాటిలో కేవలం 50 గనులు మాత్రమే ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాయి. సింగరేణి సంస్థకు చెందిన ఐదు గనులు ఈ ఘనతను దక్కించుకోవడం విశేషమని తెలిపారు. వాటిలో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్కే న్యూటెక్, ఆర్కే-6 భూగర్భ గనులతో పాటు బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓపెన్‌కాస్ట్, సత్తుపల్లి ప్రాంతంలోని జేవీఆర్ ఓసీ-2, రామగుండం-3 ఏరియాలోని ఆర్జీ ఓసీ-1 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ పొందాయని వివరించారు. సింగరేణిలో ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన ఐదు గనుల్లో రెండు భూగర్భ గనులు శ్రీరాంపూర్ ఏరియాకు చెందినవే కావడం అత్యంత గర్వకారణమని జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యంగా ఆర్కే న్యూటెక్ గని జాతీయ స్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ పొందిన 50 గనుల్లో మొదటి స్థానం సాధించి సింగరేణి సంస్థకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. అలాగే ఆర్కే-6 భూగర్భ గని కూడా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం శ్రీరాంపూర్ ఏరియా ఉద్యోగులు, అధికారులు సమిష్టి కృషికి నిదర్శనమని కొనియాడారు. ఆర్కే న్యూటెక్ గని వరుసగా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తోందని ఆయన తెలిపారు. 2023-24 సంవత్సరంలో ఇదే గని జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, ఈసారి ఏడు విభాగాల్లో 50కుపైగా ప్రమాణాల ఆధారంగా నిర్వహించిన మూల్యాంకనంలో 99 మార్కులు సాధించి దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం సింగరేణి చరిత్రలో విశేష విజయమన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ఈసీ నిబంధనల అమలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ఉద్యోగుల సంక్షేమం, సమీప గ్రామాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు వంటి అనేక అంశాలను పరిశీలించిన అనంతరం ఈ రేటింగ్‌లు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని రెండు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం సింగరేణి నాణ్యత, పనితీరు, భద్రతా ప్రమాణాలకు జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గుర్తింపని ఆయన వ్యాఖ్యానించారు. ఇక ఫైవ్ స్టార్ రేటింగ్ పొందిన ఐదు గనులతో పాటు సింగరేణి సంస్థకు చెందిన మరో 17 గనులు ఫోర్ స్టార్ రేటింగ్ సాధించడం కూడా సంస్థ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. రాబోయే రోజుల్లో శ్రీరాంపూర్ ఏరియాలోని మిగిలిన అన్ని గనులు కూడా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించేలా అధికారులు, ఉద్యోగులు మరింత సమిష్టిగా కృషి చేయాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన గనుల అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.




# గత ప్రభుత్వంలో పని..ఈ ప్రభుత్వంలో ప్రారంభం.. మరి బిల్లులు ఎప్పుడు సార్?





- అసలు కంటే వడ్డీల భారమే ఎక్కువైంది
- బిల్లులు మంజూరు కాకుంటే ఆత్మహత్యలే శరణ్యం
- విటిడిఏ చైర్మన్ మహేందర్ జాదవ్ ఆవేదన

**నేరడిగొండ జులై 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని సావర్గం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విటిడిఏ చైర్మన్ మహేందర్ జాదవ్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఐటీడీఏ ద్వారా రూ. 20 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణం పూర్తయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే భవన ప్రారంభోత్సవం కూడా జరిగిందని ఆయన గుర్తుచేశారు. అయితే, నాటి నుండి నేటి వరకు భవన నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరు కాకపోవడం దారుణమన్నారు. బిల్లులు రాకపోవడంతో భవన నిర్మాణ కర్తలకు అసలు కంటే వడ్డీల భారమే ఎక్కువగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "బిల్లులు వచ్చేదెప్పుడు? తెచ్చిన అప్పులు తీరేదెప్పుడు?" అంటూ కాంట్రాక్టర్లు, బాధ్యులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే తపనతో అప్పులు తెచ్చి మరీ పనులు పూర్తి చేస్తే.. ప్రభుత్వాలు బిల్లులు ఆపేసి చైర్మన్‌లను, స్థానిక నాయకులను తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పంచాయతీ భవన నిర్మాణ బిల్లులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలే శరణ్యమవుతాయని మహేందర్ జాదవ్ హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ బిల్లులను విడుదల చేసి తమను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సోన్ మండలంలో విషాదం...





**వ్యవసాయ పొలంలో కరెంట్ షాక్‌తో రైతు దుర్మరణం**

**సోన్, జులై 12(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని బొప్పారం గ్రామానికి చెందిన రావర్ల ముత్యం వయస్సు (46) ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే రైతు మృతి చెందాడు. రోజువారి పనుల నిమిత్తం ఉదయం తన వ్యవసాయ పొలానికి కాలినడకన బయలుదేరాడు. ఈ క్రమంలో రహదారి పక్కన ఉన్న విద్యుత్ నియంత్రిక తీగ ఎల్లి లైను ప్రమాదవశాత్తు తగిలాడు. దీంతో విద్యుత్ ఘాతానికి గురై రైతు అక్కడికక్కడే మృతి చెందాడు, మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు అయినా వ్యక్తి ఇలా మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## వరుస నేరాలకు పాల్పడుతున్న ఫిర్దోష్

# ఏ కద్దు ఏ కదీమ్ ఖాన్‌పై పీడీ యాక్ట్ నమోదు





- ఇప్పటివరకు 25 కేసుల్లో నిందితుడు
- హత్య, ఇంటి చోరీలు, దొంగత నాలు, దోపిడీ, బెదిరింపులు, శారీరక దాడుల కేసుల్లో ప్రధా న నిందితుడు
- పదేపదే నేరాలకు పాల్పడు తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న నిందితుడిపై కఠిన చర్య
- ఇప్పటికే జైలులో ఉన్న నింది తునికి పీడీ యాక్ట్ పత్రాలు
- ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా

**ఆదిలాబాద్ బ్యూరో, జులై 12,( ప్రజా జ్యోతి) :** ఫిర్దోష్ ఏ కద్దు ఏ కదీమ్ ఖా న్ (29) s/o గుల్ మహమ్మ ద్, బంగారి గూడ గ్రామం, ఆ దిలాబాద్ మండలం పై పీడి యాక్ట్ నమోదైంది. ఆదిలాబా ద్ జిల్లా పరిధిలో వరుసగా హ త్యలు, ఇంటి చోరీలు, దొంగత నాలు, దోపిడీలు, బెదిరింపు లు, శారీరక దాడులకు పాల్ప డుతూ ప్రజల్లో భయభ్రాంతు లు సృష్టిస్తున్న ఫిర్దోష్ ఏ కద్దు ఏ కదీమ్ ఖాన్ పై పీడీ యాక్ట్ (గూండాయాక్ట్-ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) నమోదు చేసినట్లు ఆది లాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. ఆయన తె లిపిన వివరాల ప్రకారం, నింది తుడిపై ఇప్పటివరకు దాదా పు 25 కేసులు నమోదు అ య్యాయి. వీటిలో హత్య కేసు లు, ఇంటి చోరీలు, దొంగతనా లు, దోపిడీ, బలవంతపు వ సూళ్లు (ఎక్స్‌టార్షన్), శారీరక దాడులకు సంబంధించిన కే సులు ఉన్నాయి. పలు కేసు ల్లో అరెస్టై జైలు శిక్ష అనుభ వించినప్పటికీ, విడుదల అ నంతరం తన ప్రవర్తనలో ఏ లాంటి మార్పు లేకుండా మళ్లీ నేరాలకు పాల్పడుతూ ప్రజ ల్లో భయాందోళనలు సృష్టిస్తు న్నాడు. నిందితుడిపై గతంలో ఆదిలాబాద్ వన్‌టౌన్, ఆదిలా బాద్ రూరల్, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లలో వివిధ నేరాల కు సంబంధించి కేసులు నమో దు కాగా, కొన్ని కేసుల్లో కోర్టు ద్వారా శిక్ష పడింది, మరికొన్ని కేసులు విచారణలో ఉన్నా యి. ఇటీవల కూడా వరుసగా కొత్త నేరాలకు పాల్పడిన నేప థ్యంలో, ప్రజల శాంతిభద్రతల కు ముప్పుగా మారిన అతని పై కఠిన చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఏర్పడింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉం చుకుని, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీ ఎస్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేశారు. ప్రస్తుతం జైలులో ఉన్న నిందితునికి అ ధికారికంగా పీడీ యాక్ట్ పత్రాలను అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రూ రల్ సీఐ రహీం పాషా మాట్లా డుతూ, ప్రజల ప్రశాంత జీవ నానికి భంగం కలిగించే విధం గా పదేపదే నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామ ని తెలిపారు. నేరాలను ఏ మాత్రం ఉపేక్షించబోమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా నేర కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధ న్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈనెల 14న మంచిర్యాల పర్యటన

- ఎస్ఆర్పీ-3 గని సందర్శన.. సింగరేణి కార్మికులు, కుటుంబ సభ్యులతో సమావేశం



**మంచిర్యాల, 12,జులై (ప్రజాజ్యోతి) :** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈనెల 14వ తేదీ (మంగళవారం) మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. తాడిచర్ల-2 కోల్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వస్తున్న కేంద్ర మంత్రి మధ్యాహ్నం 2 గంటలకు ఎస్ఆర్పీ-3 గనిని సందర్శిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మంచిర్యాలలోని ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే సమావేశంలో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ పర్యటనలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేరబెల్లి రఘునాథ్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ఆదిలాబాద్‌లో విజయవంతంగా ముగిసిన ఆహార భద్రత శిక్షణ



**ఆదిలాబాద్ బ్యూరో, జులై 12, (ప్రజా జ్యోతి) :** ఆహార నాణ్యతను మెరుగుప రచడం ఆహార భద్రతా ప్రమా ణాలను అమలు చేయడం ల క్ష్యంగా, ఆదిలాబాద్ లోనిథా క్యాపూర్, తనిష్క్ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో అడ్వాన్స్ కేటరింగ్ అంశంపై ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ & సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కా ర్యక్రమంలో సుమారు 100 మంది ఫుడ్ బిజినెస్ ఆపరేట ర్లు (ఎఫ్ బీ ఒ లు) ఎంతో ఉ త్సాహంగా పాల్గొన్నారు. పా ల్గొన్న వారందరికీ ఆహార భద్ర త, పరిశుభ్రత, భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ మార్గదర్శకాలపై సమ గ్రమైన అవగాహన కల్పించారు. **నిబంధనల అమలు - ప్రాధాన్యత :** ఆహార వ్యాపారాల్లో నిబం ధనల అమలుపై ప్రతి ఒక్క రూ అవగాహన కలిగి ఉండా లని ఈ సందర్భంగా నిర్వాహ కులు సూచించారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం (ఎ ఫ్ ఎస్ ఎస్ ఎ) 2006, సెక్షన్ 16(3)(హెచ్) ప్రకారం, రాష్ట్ర లేదా కేంద్ర లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్, ప్రతి 25 మంది ఆహార హ్యాం డ్లర్లకు కనీసం ఒక శిక్షణ పొం దిన ఫుడ్ సేఫ్టీ సూపర్‌వైజర్ ను కలిగి ఉండటం తప్పనిసరి. ప్రజల ఆరోగ్యానికి ప్రాధా న్యతనిస్తూ, ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాలను ఖచ్చితం గా పాటించాలి," అని నిర్వా హక బృందం పేర్కొంది. ఈ శిక్షణ ద్వారా పాల్గొన్న వారందరూ ఆహార తయారీ, నిల్వ పంపిణీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిం చేలా నైపుణ్యాలను మెరుగు పరుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్.ఒ.సి.ఐ.ఈ.టి.వై. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## లఖంపూర్‌లో ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్ సుజాత




**నేరడిగొండ, జులై 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని లఖంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియను స్థానిక గ్రామ సర్పంచ్ సేదమకి సుజాత గంగాధర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో (బీఎల్ఓ) కలిసి ఓటరు నమోదు, మార్పులు-చేర్పుల ప్రక్రియను ఆమె దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు గ్రామస్తులంతా సహకరించాలన్నారు. వివరాల మార్పులు, చేర్పుల కోసం అవసరమైన పత్రాలను బీఎల్ఓలకు సమర్పించి, తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఎల్ఓ జైతు, పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



**సోనాల జులై 12 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రం లోని ఎస్సీ బాలుర ప్రభుత్వ వసతి గృహాన్ని (హాస్టల్) మం డల పరిషత్ అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందు తున్న వసతులు, భోజన సదుపాయాలను ఆయన స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీ డీవో గారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి.. వారికి ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వంటగది, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, నిత్యావసర వస్తువుల నిల్వ లను పరిశీలించారు. వసతి గృహ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు తాగునీటి ఇబ్బం దులు లేకుండా చూడాలని వార్డెన్ విజయ్ కుమార్‌ను ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కుంటాం
- త్వరలోనే వార్డుల రూపు రేఖ లు మారుస్తాం



**ఆదిలాబాద్ బ్యూరో, జులై 12, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ పట్టణ ప్రజల సం క్షేమం, వార్డుల సమగ్ర అభి వృద్ధియే ధ్యేయంగా తాము అహర్నిశలు శ్రమిస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ బండా రి అనూష సతీష్ స్పష్టం చేశా రు. స్థానిక సమస్యల పరిష్కా రంపై వారు సానుకూలంగా స్పందించారు. ప్రజాస్వామ్యం లో ప్రజలే పాలకులని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుం డా ప్రతి ఒక్కరి ఇబ్బందులను తొలగించడానికి కట్టుబడి ఉ న్నామని భరోసా ఇచ్చారు.

పట్టణంలోని పలు వార్డులలో నెలకొన్న పారిశుధ్య, ఇతర మౌలిక వసతుల సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఆమె తెలిపారు. నిధుల కొరత లేదా సాంకేతిక కారణాల వల్ల కొన్ని పనులు ఆలస్యమైన ప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కల గకుండా ప్రత్యామ్నాయ చర్య లు చేపడుతున్నట్లు వివరిం చారు. అధికారులు, సిబ్బంది తో కలిసి ప్రతి సమ స్యనూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరి తగతిన శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చా రు.ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి సాధన వార్డుల అభివృ ద్ధి కేవలం మున్సిపాలిటీ బా ధ్యత మాత్రమే కాదు, ఇందు లో ప్రజల భాగస్వామ్యం కూ డా ఎంతో కీలకం. మీ సలహా లు, సూచనలు ఎల్లప్పుడూ స్వాగతిస్తాం అన్నారు. వార్డు లను పరిశుభ్రంగా, ఆదర్శవం తంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒ క్కరూ సహకరించాలని చైర్ పర్సన్ బండారి అనూష సతీ ష్ పిలుపునిచ్చారు.త్వరలోనే అన్ని పెండింగ్ పనులను పూ ర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తెస్తామని, ప్రజలు ఎవ రూ అధైర్య పడవలసిన అవ సరం లేదని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## మక్తల్ లో మంత్రుల పర్యటన..బందోబస్తు ఏర్పాటును పరిశీలించిన డీఎస్పీ

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు మక్తల్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు చేయనున్న



సందర్భంగా మరియు బహిరంగ సభలో ఉన్న నేపథ్యంలో సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తిప్రస్పల్లి నుండి మక్తల్ వరకు, అలాగే కచ్వర్ నుండి మక్తల్ వరకు బైక్ ర్యాలీ సందర్భంగా ఆ మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా మక్తల్ పట్టణంలో హైలాండ్ స్కూల్ సమీపంలో బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.
మంత్రుల పర్యటన మొత్తం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి అంశాన్ని నిశితంగా పర్యవేక్షించినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య వెల్లడించారు. బందోబస్తు పర్యవేక్షణలో డీఎస్పీ నల్లపు లింగయ్యతో పాటు మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ రాజు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## వనపర్తి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ధనలక్ష్మి

- 81 ఓట్లతో విజయం.. నూతన కమిటీని సత్కరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూలై 12 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా వనపర్తి మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ పెద్దమారు ధనలక్ష్మి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 127 ఓట్లు



పోలవగా, ధనలక్ష్మి 81 ఓట్లు సాధించి అధ్యక్షురాలిగా విజయం సాధించారు. ఈ సందర్భంగా నంది హిల్స్‌లోని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాస కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు పెద్దమారు ధనలక్ష్మితో పాటు అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. అసోసియేషన్ సభ్యుల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపిన ధనలక్ష్మి, సభ్యుల సంక్షేమం, రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం, అసోసియేషన్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన నేపథ్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

గద్వాల జూలై 12(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13వ,తేదీ (సోమవారం)



తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, అలాగే ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి,సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 27న,అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు

-డిపో మేనేజర్ యాదయ్య

నాగర్ కర్నూల్ : జూలై 12 (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ డిపో నుంచి అరుణాచలగిరి ప్రదక్షణకు యాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును



ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న,ఉదయం 7-00గంటలకు బస్సు బయలుదేరి 30న,తేదిన తిరుగు ప్రయాణం అవుతుందని,టికెట్ చార్జీలు పెద్దలకు 3,600 చిన్నపిల్లలకు రూ.2,400 నిర్ణయించి అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని భక్తులు ఈ అవకాశన్ని వినియోగించుకోవచ్చని. వివరాలకు 9885042895-9490411591లో సంప్రదించాలని డి.ఎమ్ తెలిపారు.

## ఎస్ఐఆర్ పై ఆటో ప్రచారానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి శ్రీకారం

- - ఓటరు జాబితా పారదర్శకతకు ప్రజల సహకారం అవసరం
- - ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పిలుపు

వనపర్తి, జూలై 12 (ప్రజాజ్యోతి): సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచార వాహనాన్ని ఆదివారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోయిన వారు, చిరునామా మార్పు, పేరు లేదా ఇతర వివరాల సవరణ, తొలగింపు వంటి సేవలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా పొందవచ్చని తెలిపారు. ఓటరు జాబితా పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉండేలా భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు. చివరి తేదీ వరకు వేచి



చూడకుండా సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించి వెంటనే దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మున్సిపాలిటీ చేపట్టిన ఆటో ప్రచారం అభినందనీయమని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి వార్డు, వీధి, కాలనీకి ప్రచారం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి కూడా ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మక్తల్ వేదికగా 18 రోడ్ల ప్రారంభోత్సవ పైలాను ప్రారంభించనున్న మంత్రులు

-573 కోట్లతో ప్రారంభం కానున్న 18 రోడ్ల ప్రారంభోత్సవ పైలాను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సోమవారం స్థానిక మక్తల్ వేదికగా ముగ్గురు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి మంత్రులు పాల్గొని ప్రారంభిస్తారు. మక్తల్-నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు కి 237 కోట్లతో అధిక మొత్తంలో నిధులు వేచ్చించి 26 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం జరుగుతున్నందున ఇక్కడి నుండి ప్రారంభమవుతాయని అతి తక్కువ రోజుల్లో మీటర్ కు మూడున్నర పాలనలో వచ్చాక ఇబ్బందుల తమ ఇబ్బందులుగా భావించి దాదాపు 20 సంవత్సరాల వరకు నారాయణపేట మక్తల్ రోడ్డుపై ప్రయాణించే దారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినితో



పైలాన్ 573,28కోట్లతో నిర్మాణం కొనసాగే రోడ్లను ప్రారంభించే పైలాను మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం ఉదయం పరిశీలించారు. ప్రధానంగా మక్తల్ - నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు కే 237 కోట్లు.మరికల్ - మినాస్ పూర్ - లింగంపల్లి రోడ్డు కు 49.57 కోట్లు.ఆత్మకూరు - మరికల్ రోడ్డు కు 22.47 కోట్లు.మాగనూరు మండలం నల్లగట్టు - నుంచి హిందూపూర్ రోడ్డుకు10.49 కోట్లు మరికొన్ని రోడ్లను హ్యామ్ రోడ్ల కింద నిధులు మంజూరైయ్యాయి. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకుగాను సోమవారం ఉదయం ముగ్గురు వ్యయంతో నాలుగు మనసులు మధ్యలో గ్రీన్ ప్లాంటేషన్ తో త్రీ లేయర్స్ నిర్మించే రోడ్డును 15 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం రోడ్డుని వేసిన కంపెనీ వారి మెంటెనెన్స్ కొనసాగిస్తారని మంత్రి తెలిపారు. గతప్రయ గత ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి పట్టించుకోనందున జిల్లా కేంద్రాల నుండి మక్తల్ కు రావడానికి ఇబ్బంది పడే వాహనదారుల దుస్థితిని ప్రభుత్వం చూస్తున్న పట్టించుకోలేదని రోడ్లలో ప్రయాణించే అందుకు ఇబ్బంది పడిన ఓ ఓ శాసనసభ్యుడు నారాయణపేట మరికల్ మక్తల్ నుండి రాయచూర్ కి వెళ్లేవారని. కానీ తమ ప్రభుత్వం పరిస్థితి వివరించి 237 కోట్ల నిధులను మంజూరు చేయించానని. టెండర్ ఖరారైన నిధులు మంజూ రైన పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రతిపక్షాలు ఆరోపణలకు సమాధానంగా పనులు ప్రారంభించేందుకు గాను సోమవారం ముగ్గురు మంత్రులచే ప్రారంభోత్సవం చేయిస్తున్నానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ గుప్తా,కావలి శ్రీహరి, వాకిటి హనుమంతు, కావాలి తాయప్ప, శివకుమార్, శివకుమార్ గోవర్ధన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ కు మల్టీపర్పస్ ఆడిటోరియం మంజూరు

-మూడు కోట్లు కేటాయించిన ప్రభుత్వం
-ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : 12 జులై (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ పట్టణంలో అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేట్ అధికారిక కార్యక్రమాలు,సాంస్కృతిక ప్రదర్శనలు,సమాజ ప్రయోజన కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక అత్యాధునిక మల్టీపర్పస్ ఆడిటోరియం ఏర్పాటు కాబోతోంది.ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జీవో నెంబర్ 203 తో మూడు కోట్ల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు. పట్టణంలో సరైన వేదిక లేక ప్రజలు,అధికారులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి ఆడిటోరియం నిర్మాణ ప్రాధాన్యతను వివరించగా ఇందుకోసం ప్రభుత్వ భూమిని కూడా గుర్తించి, నిధులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించిన మంత్రి తక్షణమే నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మల్టీపర్పస్ ఆడిటోరియం అందుబాటులోకి వస్తే నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు,సాంస్కృతిక కళాకారు లకు గౌరవప్రదమైన వేదిక లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తమ అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## కొల్లాపూర్- పెబ్బేర్ రూట్ లో కిక్కరిసిన ప్రైవేట్ బస్సులు.

ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్టీసీ అధికారులు.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. కొల్లాపూర్-పెబ్బేరు, పెబ్బేర్ నుండి కొల్లాపూర్ రహదారి పైన నడిచే కొన్ని ప్రైవేటు బస్సులలో రోజుకు రోజుకు ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని ప్రజలు అంటున్నారు.సీటింగ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులు బస్సులలో నిలబడెందుకు కూడా స్థలం లేకుండా ప్రయాణం సాగుతున్నడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అధిక రద్దీ కారణంగా ప్రైవేటు బస్సు డ్రైవర్లు తీవ్ర ఒత్తిడితో డ్రైవింగ్ నడపాల్సి వస్తుందన్నారు. బ్రేక్ వ్యవస్థ క్లచ్ ప్లేట్లు టైర్లు మైలేజ్ వంటి కీలక



భాగాలపై అదనం భారం పడే అవకాశం ఉందని ప్రవేట్ బస్సు యజమానులు వాపోతున్నారు అత్యవసర పరిస్థితిలో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొల్లాపూర్ నుండి పెబ్బేరు రూట్ లో అదనపు బస్సులు నడపాలని ప్రవేట్ బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా రవాణా శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు

## ప్రమాద బాధితుడికి రూ.70 వేల అండ

- ·మానవత్వం చాటుకున్న అంబేద్కర్ యువజన సంఘం.. ప్రమాద బాధితుడికి రూ.70 వేల ఆర్థిక సాయం

చిన్నంబావి , జూలై 12 (ప్రజా జ్యోతి) ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని మరోసారి నిరూపించింది పెద్దమారూర్ అంబేద్కర్ యువజన సంఘం. విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడికి సంఘం సభ్యులు రూ.70 వేల ఆర్థిక సాయం అందించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. చిదంబవి మండలం పెద్దమారూర్ గ్రామానికి చెందిన దారా శ్రీనివాసులు కుమారుడు దారా దినేష్ కొద్ది రోజుల క్రితం విద్యుత్ స్తంభంపై పనిచేస్తుండగా 11 కేవీ విద్యుత్ తీగ తగలడంతో తీవ్ర కరెంట్ షాక్‌కు గురై స్తంభంపై నుంచి కిందపడి పోయాడు. ఈ ప్రమాదంలో వెన్నెముక విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. అత్యవసర శస్త్రచికిత్సకు సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించడంతో విషయం తెలుసుకున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్థుల సహకారంతో రూ.70 వేల విరాళాన్ని సేకరించారు. అనంతరం గచ్చిబౌలిలోని గమన్ ఆస్పత్రికి వెళ్లి దినేష్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బిజ్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన "పే బ్యాక్ టూ సొసైటీ " సందేశాన్ని ఆచరణలో పెడుతూ విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా 2018లో దారా భీముడు వైద్యానికి రూ.88 వేల, 2019లో గడ్డం కురుమయ్య (సూపర్ మ్యాన్)కు రూ.42 వేల, 2023లో క్యాన్సర్‌తో బాధపడుతున్న దాసరి చిన్న కోమ్ములయ్యకు రూ.65,500 ఆర్థిక సాయం అందించినట్లు గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి ఇదే తరహా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. సహకరించిన ప్రతి దాతకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ నాగరాజు, సలహాదారులు దాసరి లక్ష్మణ్, గడ్డం స్వాతిముత్యం, గడ్డం శ్రీహరి, ములే రామకృష్ణ, ఎస్ఎస్‌డీ అధ్యక్షుడు ములే వెంకటస్వామి, జీహెచ్ఎంసీ క్లాస్-1 కాంట్రాక్టర్ అన్నల్ దాస్ మధుసూదన్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్నల్ దాస్ కుమార్, సబ్ ఇంజినీర్ ఎద్దుల మద్దిలెట్టి, సీనియర్ అసిస్టెంట్ ధారా మధు, బాపన్‌పల్లి రవికుమార్, ధారా బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు. దినేష్ కుటుంబ సభ్యులు సంఘం సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## సర్వే గడువులోగా పూర్తి చేయాలి: ఆర్డీవో బన్సీలాల్

చిన్నంబావి,జూలై 12 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పనులను పూర్తి చేయాలని.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండలంలో ఆదివారం ఆర్డీవో బన్సీలాల్ పర్యటించారు, పెద్దమారూర్, దగడపల్లి,అమ్మాయిపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే పనులను పరిశీలించి బీఎల్ఓలకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటి వివరాలను క్షుణ్ణంగా నమోదు చేసి, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిబంధనల



ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. తప్పుడు సమాచారం నమోదు చేయడం లేదా నిర్లక్ష్యంగా సర్వే నిర్వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, సందేహాలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల సూచనలు తీసుకుని ముందుకు సాగాలని ఆర్డీవో బన్సీలాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, శ్రీనివాస్,గిర్దావర్ కురుమూర్తి, శ్రీశైలం, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గడ్డం నరహరి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాపురం గ్రామంలో సర్ పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ బన్సీ లాల్.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో నిర్వహించనున్న సర్ కార్యక్రమాన్ని కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్ ఈ ఆర్వో ఆదివారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ఓటర్ జాబితా సవరణలు రికార్డ్ నిర్వాహరణ ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆర్డీవో బన్సీలాల్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నియబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు అర్హులైన ప్రతి ఓటర్



కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను త్వరగా తిన పరిశీలించి నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఖాజమైనుద్దీన్ బి ఎల్ ఓ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ఫేక్ ప్రచారం.. పోలీసులకు బీఆర్ఎస్ పట్టణ నాయకుల ఫిర్యాదు

మహబూబ్‌నగర్, 12 జూలై (ప్రజా జ్యోతి బ్యూరో): మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని వీడి శేర్లింగంపల్లి లేదా రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు వెళ్తున్నారంటూ "యు టివి" యూట్యూబ్‌లో ప్రసారమైన కథనం పూర్తిగా అవాస్తవమని, ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసిన ఫేక్ న్యూస్ అని బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పట్టణ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం మొదటి పట్టణ సీఐ అప్పయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చివరి రక్తబొట్టు వరకు మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచే ప్రజలకు సేవ చేస్తారని స్పష్టం చేశారు. ఆయన 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. బీసీలు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం



చేస్తున్నందుకే కొందరు కుట్రపూరితంగా ఆయనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం శ్రీనివాస్ గౌడ్ ప్రతిష్ఠను, విశ్వసనీయతను దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే ఈ కథనాన్ని ప్రసారం చేశారని ఆరోపించారు. కనీస జర్నలిస్టు విలువలు పాటించకుండా, శ్రీనివాస్ గౌడ్ వివరణ తీసుకోకుండానే తప్పుడు వార్తను ప్రసారం చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. సంబంధిత ఫేక్ కథనాన్ని, దానికి సంబంధించిన డిజిటల్ లింకులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలియక కొందరు తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఆ వీడియోను షేర్ చేసి ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఐ అప్పయ్యకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్ నవకాంత్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గణేష్, సుధాకర్, అప్సర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల గూడెంలో మాట ఇచ్చాడు ధర్మసాగర్ నుంచి నీటిని వదిలి పూజలు చేసిండు



**రఘునాథపల్లి, జులై 12(ప్రజాజ్యోతి) :** శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు మండల గూడెం కి వచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి సభలో మాట్లాడుతూ పంటలు మీరు వేసుకోండి నీటిని తెచ్చే బాధ్యత నాది అని రైతులకు మాట ఇచ్చాడు. వెంటనే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి లతో మాట్లాడి దేవాదుల నుండి రెండు పంపుల ద్వారా ధర్మసాగర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేపించి అక్కడినుండి స్టేషన్ఘన్పూర్ రిజర్వాయర్కు నీటిని వదిలి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. రఘునాథపల్లి మండలంలోని రిజర్వాయర్లకు అన్ని గ్రామాల చెరువులకు నీటిని విడుదల చేసేందుకు కడియం శ్రీహరి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి నామాల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, యువజన నాయకుడు లోనే శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళల పరిరక్షణకు తోడ్పాటు

### డప్పు కళాకారులకు వాద్యాల పంపిణీ



**హసన్‌పర్తి, జులై 12(ప్రజాజ్యోతి) :** జానపద కళల పరిరక్షణకు చేయూతనిస్తూ హసన్‌పర్తి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డప్పు కళాకారులకు డప్పులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మట్ల విష్ణు యాదవ్ సహకారం అందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ జానపద సంప్రదాయాలను సజీవంగా నిలబెట్టడంలో డప్పు కళాకారుల సేవలు అమూల్యమని కొనియాడారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే డప్పు కళను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. డప్పుల పంపిణీతో ఆనందం వ్యక్తం చేసిన కళాకారులు, మట్ల విష్ణు యాదవ్‌తో పాటు యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగపురి సరోజన కుటుంబ సభ్యులను ఓదార్చి 3,000 రూపాయలు ఆర్థిక సహాయం

### – ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలోనాగపూరి సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో 3000 రూపాయలు'ను ఆర్థిక సహాయం చేసిన ఎస్సార్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, గారె నరేష్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్ వార్డ్ నెంబర్ లు పెండోటా శ్రావణి శివ, కైతోజు సోమన్నపార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సింగరేణి భరోసాను విజయవంతం చేయాలి



**చిట్యాల(ప్రజా జ్యోతి) జూలై 12 :** నేడు సాయంత్రం మూడు గంటలకు భూపాలపల్లి లోని గొర్లవేడు రోడ్డు వి ఎల్ కన్వెన్షనల్ లో జరిగే సింగరేణి భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు వివరించారు. కాబట్టి మండలంలోని కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్, రాజేందర్, ప్రభాకర్ ,మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరన కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుధగాని అనూష శ్రీనివాస్ కూతురుల కూతురు సారీ ఫంక్షన్ లో ఆదివారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్ అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ స్థానిక సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు, మాజీ సర్పంచ్ నలామాష సారయ్య మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు,, ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్, పార్టీ ముఖ్య నాయకులు వెంకటలక్ష్మి, గారే నరేష్, అశోక్, అబోథ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారూ.

## అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

**– గోవింద నామస్మరణతో మారుమోగిన అయ్యప్ప ఆలయం..**
**– స్వామివారిని దర్శించుకున్న వందలాది భక్తులు**





**పరకాల, జూలై 12, (ప్రజా జ్యోతి) :**
పరకాల పట్టణంలోని హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. బ్రహ్మశ్రీ పాలకుర్తి గౌతమ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ, ఆలయ ధర్మకర్త, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భక్తుల 'గోవింద... గోవింద...' నామస్మరణ మధ్య స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం పరకాల పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా అయ్యప్ప స్వామిని దర్శించుకొని కోరుకున్న కోరికలు నెరవేరాయని, ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కూడా కొలువుదీరడంతో ఆలయ మహిమ మరింత పెరిగిందని, భక్తుల రద్దీ మరింత అధికమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ సవరణ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి

**– మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**



**నర్సంపేట జూలై 12 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ఎన్నికల ప్రక్రియపై ప్రతి పౌరుడికి సరైన అవగాహన ఉండటం ఎంతో అవసరమని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణానికి చెందిన 25వ వార్డులో ప్రతి ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ అర్హుడైన ఓటరు పేరు ఎన్నికల జాబితాలో ఉండేలా ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రతి ప్రక్రియకు ప్రజలు బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు నమోదు వివరాల ధృవీకరణ అవసరమైన సవరణలు,అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా తీసుకోవాల్సిన చర్యల వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డాను ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడంతో పాటు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఎలాంటి అపోహలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కోరుతున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు కాట ప్రభాకర్, బిఎల్ఓ చింతల మౌనిక, కాట రాహుల్,కాట అఖిల్, ముద్రబోయిన రాజు, పొలాబోయిన ప్రణయ్ భాస్కర్, భూక్యా గణేష్,చీకటి శివమణి, కిసరి భార్గవ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యత..!

**వెంకటాపురం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**







**సంగెం, జూలై 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఫాతిమా హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య సేవలను గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో భాగంగా గ్రామీణులకు ఉచి తంగా రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ...గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన ఫాతిమా హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా హాస్పిటల్ వైద్యులు, సిబ్బందితో పాటు గ్రామ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం





**80 మంది శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలింపు**

**ఏటూరు నాగారం, జూలై 12 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో, శంకర ఐ హాస్పిటల్ సహకారంతో, రాహుల్ ఐ ఫౌండేషన్ ప్రోత్సాహంతో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కుమారుడు పెండ్యాల పవన్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏటూరు నాగారం మండలంతో పాటు పరిసర ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన పరీక్షల్లో 80 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. వారికి భోజన వసతి కల్పించి, ప్రత్యేక బస్సు ద్వారా హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్‌కు ఉచిత శస్త్రచికిత్స కోసం పంపించినట్లు సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి నెలా ఒక రోజు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ఇప్పటికే 800 మందికి పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేయించి, వారికి చూపు ప్రసాదించినట్లు ఆయన తెలిపారు. ఉచిత కంటి పరీక్షల సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రతి నెలా నిర్వహించే ఉచిత కంటి పరీక్షలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర ఐ హాస్పిటల్ వైద్య బృందం, రాహుల్ ఐ ఫౌండేషన్ చైర్మన్ రాహుల్, దేవాలయ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## కేశవాపురం గ్రామంలో ఎస్ఐఆర్ ప్రోగ్రాం బూత్‌ల పర్యవేక్షణ

**ఇంటింటికి వెళ్లి ఓటర్ల నమోదుల పర్యవేక్షణ గ్రామ సర్పంచ్ గుజ సుధాకర్**



**రాయపర్తి జులై 12 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలంలోని కేశవాపూర్ గ్రామంలో ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం బిఎల్ఓ బిఎల్ఏలతో కలిసి ఓటర్లను సందర్శించి, రెమ్యూనికేషన్ ఫామ్ ఫిల్లింగ్, ఓటరు జాబితా పర్యవేక్షణ,చేసిన కేశవాపూర్ గ్రామ సర్పంచ్ గుజే సుధాకర్ వారితోపాటు గ్రామాధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల నరేందర్ బిఎల్ఓలు, గాజుల పద్మ గూగులోత్ దేవేందర్ బిఎల్ఏ ఉచిలుముల్ల రాజశేఖర్ బూత్ నెంబర్, 101 పొగాకు యాకన్న బూత్ నెంబర్లు 102 కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల కొమురయ్య, నల్లబొతుల ఉపేందర్ దూసరి రవి తదితరులు పాల్గొన్నారు.

## నానుమాస సారయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరామర్శ..!



**సంగెం, జూలై 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కొత్త గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నసుమాస హరిబాబు, వెంకన్నల పితృవియోగం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. హరిబాబు, వెంకన్నల తండ్రి నసుమాస సారయ్య ఇటీవల మరణించగా, ఆదివారం వారి నివాసానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నసుమాస సారయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి, కొత్తగూడెం మాజీ సర్పంచ్ వాసం సాంబయ్య, నాయకులు వాసం సారంగ పాణి, దడిగేల హరిబాబు, కొండ నరేష్, వార్డు సభ్యులు పోశాల గణేష్, దడిగేల అఖిల రాజు, ఓర్సు దేవేందర్, గందె శ్రీనివాస్, నసుమాస ప్రభాకర్, తదితరులు పాల్గొని నసుమాస సారయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు.

## నూతన వధువరులను ఆశీర్వదించి, బహుమతులను అందించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఉకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ కందుకూరి జేయశంకర్ బిసుబ్రద్ర వెంకటాలక్ష్మి కుమారుడు శివ కృష్ణ మేఘన పెండ్లి వేడుకలలో ఆదివారం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,గారే నరేష్ స్థానిక నాయకులు,దళిత రత్న అవార్డు గ్రహీత పోలేపక బిక్షపతి మాజీ ఎంపీటీసీ నార్లపురం రాజు పార్టీ ముఖ్య నాయకులు పాము మనోహర్, గిద్దె వెంకన్న, కందుకూరి రవిరమేష్ నాయక్‌లి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి చేయూత



**చిట్యాల(ప్రజా జ్యోతి) జూలై 12 :** ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం అయిన కుటుంబానికి మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ చేయూతనందించారు. మండలంలోని అందుకు తండ గ్రామానికి చెందిన దాసరి లచ్చుపతి శ్యామల వారి ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంతో ఇల్లు దగ్ధం కాగా ఆదివారం మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్ సానుభూతి తెలియపరచి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కూర మైపాల్ రెడ్డి గ్రామ అధ్యక్షులు దాసరి తిరుపతి భూకై మోహన్ వార్డు సభ్యులు ఇస్లావత్ సమ్మయ్య బాలు నాయక్ వెంకన్న సురేందర్ రామస్వామి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అచలపరిపూర్ణ సిలివేరి సైదయ్య 13వ ఆరాధన

అనంతగిరి జూలై 12 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గల గీత మందిరంలో అచల సిద్ధాంత గురువు అచల పరిపూర్ణ సిలువేరి సైదయ్య 13వ ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెస్ కళాశాల సీఈఓ కోదాడ రచయితల సంఘం కోశాధికారి ఎస్ఎస్ రావు హాజరై మాట్లాడారు అచల పరిపూర్ణ సిలివేరి సైదయ్య గీతా బోధనలతో ఎంతో మంది గీతా పారాయణ భక్తులుగా మారారని అన్నారు.గురువు సైదయ్య ఆశయాలకు అనుగుణంగా ఆయన సుమరుడు సిలువేరు లింగమూర్తి సిలివేరు సాహితీ కళా



పీఠాన్ని స్థాపించి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ విశిష్ట సేవల అందిస్తున్నారని అభినందించారు.లింగమూర్తి వృత్తి రీత్యా లెక్చరర్ గా పని చేస్తూ సాహితీ సామాజిక,ఆధ్యాత్మిక సేవలు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెర సంస్కృతిక కళామండలి అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లింగమూర్తి బహుమక ప్రజ్ఞ కలవాలని, సిలివేరి సాహితీ కళా పీఠం ద్వారా వైద్య సేవలు కవుల పుస్తకావిష్కరణలు సన్మానాలతో 15 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను కొనియాడారు.గురువుల ఆశీస్సులతో మున్ముందు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా సిలువేరు సాహితి కళా పీఠం లింగమూర్తి అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం కవి గడ్డం కృష్ణారెడ్డి రచించిన కృష్ణ శతకం పద్య కావ్యాన్ని ఎస్ శ్రీనివాసరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు గడ్డం కృష్ణారెడ్డి,సరికొండ నరసింహారాజు, కార్టూనిస్ట్ ఎస్ ఆనంద్,కొండ లింగారావ్ వేముల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు, జగన్,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాలియా నూతన సీఐగా రాఘవరావు బాధ్యతల స్వీకరణ


హాలియా,జూలై12(ప్రజా జ్యోతి): హాలియా నూతన సీఐగా ఎస్, రాఘవరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సతీష్ రెడ్డి చౌటుప్పల్ బదిలీ కావడంతో నల్లగొండ టూ టౌన్ సిఐగా పనిచేస్తున్న రాఘవరావును హాలియా సీఐగా బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజీ 2 ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకే మొదటి



ప్రాధాన్యతని ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు హాలియా సర్కిల్ పరిధిలో ఎలాంటి చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సహించేది లేదని అట్టివారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ తన విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## శ్రీ పట్టాభిరామాలయం లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శాంతి కళ్యాణం

నార్కట్ పల్లి, జూలై 12 ( ప్రజా జ్యోతి ): శ్రీపట్టాభి రామాలయం లో శ్రీ ఉత్తర గిరి కరుణ లక్ష్మీ నరసింహ స్వామి శాంతి కళ్యాణం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తర పల్లి మణికంఠ చార్యులు పౌరోహితులు ఉత్తర పల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలోక



నువిందుగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు గుంటోజు కృష్ణమాచారి విమలదంపతులుముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ శాంతి పూజ పంచామృత అభిషేకంసుధర్శన హోమం శ్రీ ఉత్తర గిరి కరుణ లక్ష్మీ నరసింహ స్వామి వారికి పాదాలు కడగడం నూతన పట్టు వస్త్రాలు జీలకర బెల్లం మాంగళ్య దారణ తలంబ్రాలు వడిబియ్యం పోయ్యడం కళ్యాణ తంతు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు మహాత్మ గాంధీ గుడి పంతులు చోల్లేటి పవన్ కుమార్ శర్మ,మునోజు నవీన్ శర్మ,చోల్లేటి నరేష్ శర్మ,కొత్తపేట నరసింహచార్యులు,మరియు గుంటోజు వెంకటారమణ చారి శ్రీకాత్ చారి, కొత్తపేట వెంకటాచారి,కృష్ణవేణి దంపతులు,యాట వెంకన్న ఇంజమూరి ఆంజనేయులు,ఇందిరమ్మ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ భజన మండలి బృందానికి 25 వేలు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్

మునుగోడు జులై 12 (ప్రజా జ్యోతి): మునుగోడుమండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ మహిళ భజన మండలి బృందానికి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు..భక్తి భావాన్ని పెంపొందించడానికి పాటుపడాలి అన్నారు..భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరామ ఆలయం క్షేత్ర కమిటీ పూజా రులు తదితరులు పాల్గొన్నారు



# అజ్జలాపురం ముద్దుబిడ్డకు అరుదైన గౌరవం

**మెగావత్ చందు నాయక్‌కు 'గౌరవ డాక్టరేట్' ప్రకటన**

**సామాజిక సేవకు దక్కిన మహోన్నత గుర్తింపు**

**ఆగస్టు 30న అవార్డు ప్రదానోత్సవం**

**గిరిజన గూడెం నుంచి గౌరవ వేదిక వరకు చందు నాయక్ స్ఫూర్తిదాయక ప్రయాణం**

మర్రిగూడ, జూలై 12(ప్రజా జ్యోతి ): కష్టాలను అధిగమిస్తూ, నిరుపేదలు, వికలాంగులు, వృద్ధుల అండగా నిలుస్తూ సామాజిక సేవా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న యువనేత, మునుగోడు నియోజకవర్గ గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు మెగావత్ చందు నాయక్ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. గిరిజన సంక్షేమం, సమాజాభివృద్ధి, విద్యార్థుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ప్రసిద్ధ 'ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమి ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. వచ్చే నెల ఆగస్టు 30వ తేదీన నిర్వహించబోయే ఘనమైన వేడుకలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.



**కష్టాల నుంచి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం:** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని అజ్జలాపురం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన కుటుంబంలో మెగావత్ హర్య నాయక్, పరెంగ బాయి దంపతుల ద్వితీయ సంతానంగా చందు నాయక్ జన్మించారు. చిన్ననాటి నుంచే ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, కష్టనష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, విద్యనే ఆయుధంగా మలచుకుని ముందుకు సాగారు. విద్యార్థి దశ నుంచే సమాజంలో ఉన్న అసమానతలపై, సామాజిక సమస్యలపై గళమెత్తారు.

**హక్కుల పోరాటం – అనాథల ఆశాకిరణం:** సబ్బండ వర్గాల ప్రజల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఒక బాధ్యతగల పౌరునిగా చందు నాయక్ నిరంతరం శ్రమిస్తున్నారు. ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గిరిజన తండాల అభివృద్ధి కోసం, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఆయన తనదైన శైలిలో చేసిన పోరాటాలు గిరిజన సమాజంలో ఎనలేని మార్పును తెచ్చాయి.

**విద్యే వికాసం యువతకు మార్గదర్శి:** "విద్య ద్వారానే సమాజంలో సంపూర్ణ అభివృద్ధి సాధ్యం" అని బలంగా నమ్మే చందు నాయక్, మునుగోడు నియోజకవర్గ గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గిరిజన విద్యార్థులను ఉన్నత విద్య వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిరంతరం యువతను చైతన్యపరుస్తూ, వారి ఉన్నతికి తోడ్పడుతూ నేటి తరం యువతకు ఒక ఆశాకిరణంగా, నిలువెత్తు స్ఫూర్తిగా నిలిచారు.

**గిరిజన సమాజానికి దక్కిన గౌరవం:** ఒక సాధారణ గిరిజన తండా నుంచి ప్రారంభమైన చందు నాయక్ ప్రయాణం.. నేడు అంతర్జాతీయ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ పొందే స్థాయికి చేరడం


ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY
ASIA INTERNATIONAL CULTURE RESEARCH UNIVERSITY
International Accreditation Organization IAO (USA)
Date: 09.07.2026
To:
Mr/Ms/Mrs. MEGAVATH CHANDU
Award of Honor's
We are pleased to inform you that in receipt of your application and profile has been approved by the management of ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY(Asia International Culture Research University) after scrutinizing your profile and application, we have decided to felicitate you with Honorary Doctorate Award in the category DOCTORATE IN SOCIAL SERVICES. On the occasion of Academy. (This program details will be informed shortly) at 30 August, 2026, south India, wishing you.
All The Best
Authorised signatory

వెనుక ఎనలేని కృషి, పట్టుదల, నిరంతర సేవాభావం దాగి ఉన్నాయి. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల అజ్జలాపురం గ్రామ ప్రజలతో పాటు, మర్రిగూడ మండల వ్యాప్తంగా ఉన్న గిరిజన, గిరిజనేతర సంఘాల నాయకులు, మేధావులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘనత కేవలం చందు నాయక్ వ్యక్తిగత విజయం మాత్రమే కాదని, మునుగోడు ప్రాంత గిరిజన సమాజం మొత్తం గర్వించదగిన చారిత్రాత్మక ఘట్టమని పలువురు కొనియాడారు.

## తెలంగాణ ఆర్ అండ్ బి శాఖను దేశంలోనే నంబర్‌వన్ తీర్చిదిద్దుతాం..

ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

నల్గొండ జులై 12, (ప్రజా జ్యోతి ): రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖను అన్ని రంగాల్లో నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా ,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 76 కోట్ల రూపాయల వ్యయంతో





నిర్మించనున్న నార్కట్‌పల్లి, మునుగోడు సేతుబంధు సీఆర్ఐ రైల్వే ఓవర్‌బ్రిడ్జి, ఆర్ఓబీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.
నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, సాగునీరు, వ్యవసాయం, తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎక్కువ స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
రాష్ట్రంలోనేధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్గొండ జిల్లా అని అన్నారు.నార్కట్‌పల్లి, మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నార్కట్‌పల్లి ప్రాంతాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. నార్కెట్ పల్లి మండలంలో 600 కోట్లతో హ్యాం రోడ్లను,4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు .2028లో ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్పల్లి మండల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందిస్తామని చెప్పారు.ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు.ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, సేతు బందు సిఆర్ఐఎఫ్ చీఫ్ వసంత నాయక్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు భక్తుల ఉషయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఈఎంఎస్ సంస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలకు ఇవ్వడం అభినందనీయం..

అమరావతి ఈఎంఎస్ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

కోదాడ రూరల్. జూలై 12, ప్రజా జ్యోతి : కోదాడ మండలం రెడ్లకుంట గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన అమరావతి ఈఎంఎస్





ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను ఆదివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఫ్యాక్టరీని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం సంస్థలోని ఉత్పత్తి విభాగాలు,యంత్రాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి ఇలాంటి పరిశ్రమలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు.అమరావతి ఈఎంఎస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ఏర్పాటు చేసిన వై. అనంతరావు, వై. కరాళ్ బోస్, డాక్టర్ స్టాలిన్లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పరిశ్రమ మరింత అభివృద్ధి చెంది స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన ఉత్పత్తులతో సంస్థ మంచి గుర్తింపు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడమే లక్ష్యంగా పరిశ్రమను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక యువతకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు, స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కార్యదర్శి, కరస్పాండెంట్ కె. కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, స్థానిక నాయకులు, సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం..

11వ డివిజన్‌లో డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన..

నల్గొండ జులై 12,(ప్రజా జ్యోతి ): నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్



పరిధిలోని 11వ డివిజన్ ముత్యాలమ్మ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆదివారం ఈ కార్యక్రమన్ని స్థానిక మున్సిపల్కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, డివిజన్ ఇన్‌చార్జి పజ్జేరి ప్రదీప్ పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీవాసులకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడం, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చిత్రం శ్రీనివాస్, పోగుల సాయికుమార్, దుబ్బ సుధాకర్, పబ్బిళ్ల రమేష్, కాసర్ల సునీత, మాతంగి హేమలతతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గానుగుపల్లిలో ఏకలవ్య విగ్రహం ఆవిష్కరణ

–మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నాంపల్లి, జులై,12(ప్రజా జ్యోతి): సంకల్పం, పట్టుదల, గురుభక్తితో చరిత్రలో ఏకలవ్యుడు చిరస్థాయిగా నిలిచిపోయాడని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గానుగుపల్లిలో ఏకలవ్య విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లక్ష్యం ఉంటే మార్గం దొరుకుతుందని, అవకాశాలు లేకపోయినా ప్రయత్నం ఆగకూడదని ఏకలవ్యుని జీవితం చెబుతుందన్నారు.మునుగోడులో గతంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రైతులకు యూరియా అందించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గుమ్మడపు నరసింహారావు, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలుగు శంకర్, నాంపల్లి, తుంగపాడు, రేఖ్యతండ సర్పంచ్ లు నక్క చంద్రశేఖర్, కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య, బి ఆర్ ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు ఇట్టెం వెంకట్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సపావత్ సర్దార్ నాయక్, గానుగుపల్లి మాజీ సర్పంచ్ కారింగు అహల్య నర్సింహ్, గ్రామ ఎరుకల సంఘం అధ్యక్షులు రుద్రాక్షల యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఏపూరి లింగయ్య, కుంభం చరణ్ కుమార్ రెడ్డి, మానుపాటి యాదయ్య, కోనేటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ ఆలయానికి కాట శ్రీనివాస్ గౌడ్ రూ. లక్ష విరాళం

**- ఆధ్యాత్మిక సేవలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్న కాట**







జిన్నారం(ప్రజాజ్యోతి) జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఇమామ్‌నగర్ గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ దేవాలయానికి పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ రూ. లక్ష రూపాయల విరాళాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ లు ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు కాట శ్రీనివాస్ గౌడ్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఇమామ్‌నగర్ గ్రామ ప్రజలతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అందూర్ సత్యనారాయణ, జయప్రకాష్, మన్నే రఘు, రాజిరెడ్డి, నారగౌడ్, జగన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యనగండ్ల నరేందర్, గ్రామ పెద్దలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### మునిదేవునిపల్లి గ్రామంలో
## 15వ ఆర్థిక పంచాయతీ నిధులు 7లక్షలు దోపిడీ

- నాలుగు నెలలు గడిచిన నిర్లక్ష్యంగా ఉన్న పంచాయతి అధికారులు
- అవినీతి పై అధికారుల మౌనమేల
- ప్రజావాణిలో పంచాయతీ అధికారుల ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం
- విచారణ చేసి వదిలేసిన పంచాయితీ అధికారులు
- జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలి


ప్రజాజ్యోతి
25 May 2026 - Page 3
నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.


ప్రజాజ్యోతి
అవినీతి విచారణ పై అధికారుల మౌనమేల


ప్రజాజ్యోతి
28 May 2026 - Page 8
7 లక్షల పంచాయతీ నిధుల దుర్వినియోగం..

కొండాపూర్ ప్రజాజ్యోతి మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో 15వ ఆర్థిక పంచాయతీ నిధులు 7లక్షలు గ్రామపంచాయతీ ఖాతాలో నుండి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్,పనిచేయకుండానే పంచాయతీ డబ్బులు విత్ డ్రా అనే కథనం ప్రజా జ్యోతి దినపత్రికలో ఏప్రిల్ 22న ప్రచురించడంతో స్పందించిన పంచాయితీ అధికారి డీఎల్పీఓ ఏప్రిల్ 22న విచారణ చేసి నివేదిక పై అధికారులకు అందిస్తామని తెలిపి నెల రోజులు కావస్తున్న అవినీతిపై అధికారుల చర్యలు శూన్యమయ్యాయి.

**ఆధారాలతో అవినీతి జరిగిన జిల్లా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం.**

**విచారణ చేసి నెలలు గడుస్తున్న అవినీతిపై ఎలాంటి చర్యలు లేవు.**

**జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి**

విచారణ జరిపి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అక్రమాలు చేస్తున్న పంచాయతీపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వేరే గ్రామాలు కూడా అవినీతికి పాల్పడే అవకాశం ఉంటాయి దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజలు కోరుతున్నారు.

## బీజేపీ ధార్మిక సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా శ్రీనివాసరెడ్డి

- అమీన్‌పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజును మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా జాయింట్ కన్వీనర్



అమీన్‌పూర్(ప్రజాజ్యోతి) భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా డా. శ్రీనివాసరెడ్డి పన్యాల నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అన్నవాజుర్తుల సూర్యప్రకాశ్, రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామకం అనంతరం డా. శ్రీనివాసరెడ్డి పన్యాల అమీన్‌పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజ్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాసరెడ్డి పన్యాల మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి జిల్లా జాయింట్ కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. హిందూ ధార్మిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి, ఆలయాల సంరక్షణ, ధార్మిక సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ హిందూ ధార్మిక సంప్రదాయాల పరిరక్షణకు, దేవాలయాల అభివృద్ధికి కృషి చేసే కీలక విభాగమని అన్నారు. డా. శ్రీనివాసరెడ్డి పన్యాల తన కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేసి పార్టీకి, సమాజానికి మంచి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

### ఫోటోలు దిగడానికి చెరువుకు
## వెళ్లి ప్రాణాలు విడిచిన ఇద్దరు స్నేహితులు


కొండాపూర్ ప్రజాజ్యోతి సంగారెడ్డి తార డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఐదుగురు స్నేహితులు ఆదివారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం పరిధిలోని మల్కాపూర్ గ్రామ చెరువులోకి ఫోటోలు దిగడానికి వెళ్లి అలలు ఎక్కువ రావడంతో ఇద్దరు స్నేహితులు చెరువులో మృతి చెందారు. కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం ఆదివారం 12-07-2025 సాయంత్రం 4:45 నిముషాలకు మల్కాపూర్ చెరువులో ఇద్దరు పిల్లలు మునిగిపోయారని డయల్-112 ద్వారా సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా, తారా డిగ్రీ కాలేజ్‌కు చెందిన ఐదుగురు స్నేహితులు ఆటోలో మల్కాపూర్ చెరువు వద్దకు వచ్చినట్లు తెలిసింది. వారిలో ఒక వ్యక్తి చెరువు బయట నిలబడి ఫోటోలు తీస్తుండగా, మిగిలిన నలుగురు చెరువులోకి వెళ్లి ఫోటోలు దిగుతున్నారు. ఆ సమయంలో ఈత రాని సతీష్ 17 సంవత్సరాలు, నివాసం: జోగిపేట ప్రశాంత్ 19 సంవత్సరాలు.నివాసం: ఝరాసంగం చెరువులో లోతైన నీటిలోకి వెళ్లి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మునిగి చనిపోయారన్నారు.వెంటనే గజ ఈతగాళ్ల సహాయంతో ఇద్దరినీ చెరువు నుండి బయటకు తీసి, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.



## వెంచర్లలో కోట్ల విరాళాలు

- గ్రామాభివృద్ధి మాత్రం శూన్యం..!
- వెంచర్ నిర్వాహకుల నిధులు ఎక్కడికి..?
- గ్రామస్తుల్లో అనుమానాలు
- గ్రామానికి ప్రత్యక్షంగా అభివృది పనులే చేయాలని ప్రజల డిమాండ్



కొండాపూర్ ప్రజాజ్యోతి మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామపంచాయతీ శివారులో గత కొన్నేళ్లుగా వందల ఎకరాల్లో భారీ వెంచర్లు ఏర్పాటు కావడంతో గ్రామానికి గణనీయమైన ఆదాయం వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి. గ్రామ పరిధిలో వెంచర్లు ఉండటంతో గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారంగా వెంచర్ నిర్వాహకులు గత పాలకవర్గాలతో పాటు ప్రస్తుత పాలకవర్గానికి కూడా లక్షల రూపాయల మేర నగదు సహాయం అందించినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతోంది. ఆ నిధులు గ్రామాభివృద్ధికి వినియోగించకుండా మాయమవుతున్నాయనే ఆరోపణలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, దేవాలయాల మరమ్మతులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ స్తంభాలు, వీధి లైట్ల ఏర్పాటు, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్య పనులు వంటి మౌలిక సదుపాయాల కోసం వెంచర్ నిర్వాహకులు నిధులు అందించినప్పటికీ గ్రామంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన వెంచర్లు గ్రామ శివారులో ఉన్నా గ్రామ ప్రజలకు మాత్రం కనీస సౌకర్యాలు అందడం లేదని విమర్శిస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం వెంచర్ నిర్వాహకుల నుంచి అందిన నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను గ్రామసభలో వెల్లడించి, వాటి ఖర్చుపై లెక్కలు ప్రజలకు తెలియజేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల కోసం ఇచ్చిన నిధులు ప్రజలకే ఉపయోగపడాలే గానీ వాటి వినియోగంపై అనుమానాలు తలెత్తే పరిస్థితి ఉండకూడదని అభిప్రాయ పడుతున్నారు. ఇకపై వెంచర్ నిర్వాహకులు నగదు రూపంలో కాకుండా గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను నేరుగా చేపట్టడం లేదా వస్తు రూపంలో సదుపాయాలు కల్పించడం ఉత్తమమని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు. దీనివల్ల నిధుల వినియోగంలో పారదర్శకత పెరగడంతో పాటు గ్రామానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, వెంచర్ నిర్వాహకులు అందించిన నిధుల వివరాలు, వాటి వినియోగంపై పూర్తి సమాచారం సేకరించి, అవసరమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామాభివృద్ధి పేరుతో వచ్చిన ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చువ్వాలన్నదే గ్రామస్థుల ప్రధాన డిమాండ్.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

- రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి
- జూలై 15 ఇందిరా పార్కు మహా ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని గంగారం,మాచేపల్లి, మారేపల్లి గ్రామాలలో కరపత్ర ప్రచార కార్యక్రమంలో కే రాజయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు కావస్తున్న యువకులకు ఉద్యోగాలు లేవునేటికీ రోజు నిరుద్యోగం పెరుగుతుంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవు రోజుకు నిరుద్యోగం పెరుగుతుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టి పట్టనట్టు పరిపాలిస్తున్నాయి ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన మాట ఏమయింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు కేటాయిస్తామన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్ల కోసం ఎన్నో మాటలు చెప్పి ఓడ ఎక్కిందాక ఓడ మల్లన్న ఊడదాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్టు ప్రభుత్వాల తీరు ఉంది కేంద్ర ప్రభుత్వం ఎన్ని ముందు మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైంది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనియెడల ఉద్యోగాలు కల్పించేంతవరకు నెలకు 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టు అన్నిటిని తక్షణమే భర్తీ చేయాలని జులై 15 తారీకున జరిగే హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధారణ జయప్రదం చేయాలని కొండాపూర్ మండలంలో ఉన్నటువంటి నిరుద్యోగులు అందరూ వచ్చి ఈ ధర్నా జయప్రదం చేయాలని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగామి నీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వ శాఖలో 10 లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలి.పోలీస్ శాఖలలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలను నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలి.ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నెలకు 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం జాబు క్యాలెండర్ను యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి.రాజీవ్.రాష్ట్రంలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు అన్నిటిని తక్షణమే భర్తీ చేయాలిఈ కార్యక్రమంలో మనోజ్,రాజు,రమేష్, సంపతి,సుదర్శన్, రాజేష్, సురేష్,అనిల్,రాములు, విజయ్, కిషన్,సందీప్, తారాసింగ్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## "పటాన్‌చెరు గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా"

- జీఎంఆర్ అధ్యక్షతన ఎస్ఐఆర్, సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు
- ముఖ్యఅతిథిగా హాజరైన హరీశ్‌రావు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి జీఎంఆర్ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ
- గులాబీమయమైన పటాన్‌చెరు





పటాన్‌చెరు (ప్రజాజ్యోతి) ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉన్నప్పటికీ పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రదర్శించిన ఐక్యత, ఉత్సాహం పార్టీ బలాన్ని చాటిచెబుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన, బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. సభకు ముందు ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి జీఎంఆర్ కన్వెన్షన్ వరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి,తనయుడు గూడెం విక్రమ్‌రెడ్డి నాయకత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులతో పార్టీ శ్రేణులు హరీశ్‌రావుకు ఘన స్వాగతం పలికాయి. జై తెలంగాణ.. జై కేసీఆర్ నినాదాలతో పటాన్‌చెరు పట్టణం గులాబీమయమైంది. అనంతరం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హరీశ్‌రావుకు ఆత్మీయ స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ విజయంతో యావత్ తెలంగాణ దృష్టి పటాన్‌చెరుపై పడిందన్నారు. పటాన్‌చెరు గడ్డ బీఆర్ఎస్ అడ్డాగా మరోసారి నిరూపితమైందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా పార్టీ కార్యకర్తలు చూపిన ఉత్సాహం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజలు మళ్లీ సంక్షేమ పథకాల పాలననే కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల విక్రయాలపై దృష్టి పెట్టిందని, బీఆర్ఎస్ హయాంలో అమలైన అనేక సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలులో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ **(Special Intensive Revision)** ప్రక్రియపై పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమని పేర్కొన్నారు. బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి ఓటర్ల జాబితాలను పరిశీలించాలని పిలుపునిచ్చారు. సిగాచి పరిశ్రమ ప్రమాదాన్ని ప్రస్తావిస్తూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తగిన న్యాయం చేయలేదని విమర్శించారు. పటాన్‌చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఐటీ పార్క్ కోసం కేటాయించిన భూముల విక్రయంపైనా అభ్యంతరం వ్యక్తం చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ స్థాయి నుంచి కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యతతో పార్టీ ముందుకు సాగుతోందన్నారు. త్వరలో చేపట్టనున్న బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో రెండు లక్షల మంది సభ్యులను చేర్చి పార్టీ అధినేత కేసీఆర్‌కు బహుమతిగా అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ మాజీ చైర్మన్ బాలమల్లు,ఎర్రోళ్ల శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, వివిధ మున్సిపాలిటీల చైర్మన్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.












# ప్రభుత్వ భూములపై భూమాఫియా కన్ను..

● అక్రమాలకు అధికారుల అండ?

**కొండపాక జులై 12( ప్రజా జ్యోతి):-** సిద్దిపేట జిల్లా కొండపాక కుకునూరు పెల్లి మండలాల పరిధిలో ప్రభుత్వ, దేవాదాయ భూములను లక్ష్యంగా చేసుకుని భూమాఫియా చాపకింద నీరులా విస్తరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ శాఖలోని కొందరు అధికారుల సహకారంతో చట్టాల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు, వెంచర్ల ఏర్పాటు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుద్దెడ గ్రామ పరిసరాల్లో సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని, బందారం గ్రామంలో ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కుకునూరుపల్లి మండలం రామునిపల్లిలో చెరువు భూమిలో వెంచర్ ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. మంగోలు గ్రామంలో భూముల లావాదేవీల కోసం ప్రత్యేక కార్యాలయమే ఏర్పాటు చేసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దేశ విభజన అనంతరం గ్రామం విడిచి వెళ్లిన కుటుంబాలకు చెందిన భూములను గుర్తించి, వాటిని పట్టాలుగా మార్చుకుని భారీగా లబ్ధి పొందిన ఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయని స్థానికులు గుర్తుచేస్తున్నారు. వెలికట్ట శివారులో ప్రభుత్వ భూమిలో వెంచర్ వేసి నకిలీ పట్టా నంబర్లతో ప్లాట్లు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. ఈ వ్యవహారాల వెనుక కొందరు రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికారుల కుమ్మక్కు ఉందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణకు సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



- సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి

**కొండపాక జులై 12 (ప్రజా జ్యోతి ):-** కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందూరి అయిలయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంక్షా రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు, కొండపాక మండల నాయకులు రాగం వెంకట్, చిన్నకిష్టాపూర్‌కు చెందిన సంతోష్ రెడ్డి, కొనాయపల్లి సర్పంచ్ మంజుల రాములు, మంగోల్ ఉపసర్పంచ్ రవి, పీటీ వెంకటాపూర్ ఉపసర్పంచ్ కరుణాకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అవసరమైతే దీనిని మరింత పత్రికా శైలిలో లేదా సంక్షిప్తంగా కూడా మార్చగలను.

### ఓటర్ల జాబితా ప్రత్యేక

# సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి

● సర్పంచ్ ఎడ్ల పోచయ్య



**ములుగు,జూలై 12 (ప్రజాజ్యోతి)** భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) ప్రక్రియ మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడియాలలో విజయవంతంగా కొనసాగుతుందని ఈ అవకాశాన్ని ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదును సరిచూసుకోవాలని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకుని యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మామిడాల సర్పంచ్ ఎడ్ల పోచయ్య పేర్కొన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా హెల్పడేసుకుని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్లకు ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే పరిష్కరించుకోవడానికి బూత్ లెవెల్ (బి ఎల్ ఓ) అధికారులకు వివరించాలని, గ్రామ ప్రజలు ఈ హెల్ప్ డెస్క్ ను ఉపయోగించుకొని తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ,కార్యదర్శి రాజు,వార్డు సభ్యుడు అనిల్ చారి, బి ఎల్ ఓ లు విజయ, నాగరాణి, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### పాములపర్తి శ్రీ మహంకాళి

# ఆలయం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం

● ప్రత్యేక అలంకరణలో శ్రీ మహంకాళి అమ్మవారి దివ్య దర్శనం





**మర్కూక్ జులై 12 (ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మహంకాళి ఆలయం వద్ద ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకరణలో దివ్య దర్శనం ఇచ్చారు. అనంతరం విశ్వకర్మ సంఘం సభ్యులు మాట్లాడుతూ నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని,అమ్మవారికి చేసే సేవలో ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,తాండ స్వామి గౌడ్,విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ సాధించిన డాక్టర్ మొగుల్ల ఐలయ్యకు ఘన సన్మానం

- ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ప్రస్థానం
- తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర
- సమాజ సేవలో విశిష్ట సేవలు





**మిరుదొడ్డి, జూలై 12, (ప్రజా జ్యోతి):** ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన డాక్టర్ మొగుల్ల ఐలయ్య (ఐలు కాకా)ను పురస్కరించుకుని మిత్ర బృందం ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆదివారం ఘన అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ డాక్టర్ మొగుల్ల ఐలయ్య విద్యార్థి దశ నుంచే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చురుకైన విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యువతను చైతన్యపరిచేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఉద్యమకారుడిగానే కాకుండా సమాజ సేవకుడిగా కూడా డాక్టర్ ఐలయ్య ప్రత్యేక గుర్తింపు పొందారని, ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. యువతలో సామాజిక చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో నైపుణ్య ఆర్గనైజేషన్‌ను స్థాపించి విద్య, ఉపాధి, సామాజిక సేవ, యువజన అభివృద్ధి వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. సమాజాభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న ఆయన పీహెచ్‌డీ పట్టా సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ మొగుల్ల ఐలయ్య పై రూపొందించిన పాటల సీడీని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,తో పాటు పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాటలతో ప్రేక్షకులను అలరించారు. అనంతరం డాక్టర్ ఐలయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు అమర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మిత్ర బృందం సభ్యులు, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.







# చేనేత సహకార సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం



**కొండపాక: 12 (ప్రజాజ్యోతి ):-**కొండపాక మండలం దుద్దెడ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం చైర్మన్,పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం సహకార సంఘ భవనంలో ఘనంగా జరిగింది. సహకార సంఘం అధ్యక్షునిగా దుద్దెడ గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సిరిసినగండ్ల గ్రామానికి చెందిన గంగుల గణేష్, ప్రధాన కార్యదర్శిగా మర్పడగ గ్రామానికి చెందిన లగిశెట్టి ఆంజనేయులు, కోశాధికారిగా దుద్దెడ గ్రామానికి చెందిన బొజ్జ నరేందర్, సహాయ కార్యదర్శిగా కొండపాక గ్రామానికి చెందిన పులగం కిష్టయ్య, కార్యవర్గ సభ్యులుగా బొజ్జ లలిత, వైద్యుల లక్ష్మీనారాయణ,గడ్డమీది సత్తవ్వ, రాజగిరి వీరేశం పాలకమండలి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ గూడురు శ్రీనివాస్,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన స్థానానికి చేనేతల అభ్యున్నతికి, చేనేత పని రాష్ట్రస్థాయిలో గుర్తించేలా కృషి చేస్తామని తెలిపారు. మరుగున పడిన చేనేత వృత్తికి వన్నె తెచ్చేలా తమ సంఘం అందరి సహకారంతో ముందుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడుపు భూమిరెడ్డి, లగిశెట్టి సాయిబాబా, వాసరి లింగారావు,ఆరెపల్లి మహదేవ్, నాయకులు గోనె శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, బొజ్జ జగదీశ్వర్, బొజ్జ తిరుపతి ,వైద్యుల నందకుమార్, తాళ్ళ రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణ,రాజు, వడ్లకొండ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బాల ఆలయంలో పోచమ్మ విగ్రహాల ప్రతిష్ట నిర్వహణ

● అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి సంబరాలు ● నూతన ఆలయానికి శ్రీకారం









**దుబ్బాక ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి)** ందుబ్బాక పట్టణంలోని అంగడి బజార్లో ఉన్న శ్రీ పోచమ్మ ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన బాల ఆలయంలో ఆదివారం పోచమ్మ విగ్రహాల ప్రతిష్టాపన వైభవంగా జరిగింది. బైండ్ల పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, శివసత్తుల పూనకాల మధ్య పట్నాలు నిర్వహించి, బాల ఆలయంలో శాస్త్రోక్తంగా పోచమ్మ తల్లి, ఇతర విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీరాం నరేందర్ మాట్లాడుతూ... పట్టణంలోని అన్ని కుల సంఘాల సహకారంతో పురాతన పోచమ్మ ఆలయం స్థానంలో సుమారు రూ.1 కోటి రూపాయలతో పోచమ్మ ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నట్లు తెలిపారు దానిలో భాగంగానే పాత పోచమ్మ ఆలయంలోని అమ్మవారి విగ్రహాలను శాస్త్రోక్తంగా పక్కనే నూతనంగా నిర్మించిన బాల ఆలయంలో ప్రత్యేక పూజల మధ్య ప్రతిష్టింపజేసినట్లు తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేసి, మరల అమ్మవారి విగ్రహాలను యధాస్థానంలో తిరిగి ప్రతిష్టాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 16, 17, 18వ వార్డు కౌన్సిలర్లు దేవుని రాజు, ఎండీ చాంద్ మియా, శ్రీరాం సరస్వతి, ఆలయ కమిటీ సభ్యులు వడ్లకొండ శ్రీధర్, సుభాష్ రెడ్డి, రొట్టె రాజమౌళి, జిందం గాలయ్య, బోడ శ్రీహరి, గన్నె బుచ్చిరెడ్డి, సుంకోజి ప్రవీణ్, గొల్ల రాజు, పడకంటి రాజు, చింతా రాజు, తదితరులు పాల్గొన్నారు.

### పాములపర్తి శ్రీ మహంకాళి

# ఆలయం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం

● ప్రత్యేక అలంకరణలో శ్రీ మహంకాళి అమ్మవారి దివ్య దర్శనం



**మర్కూక్ జులై 12(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మహంకాళి ఆలయం వద్ద ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకరణలో దివ్య దర్శనం



ఇచ్చారు. అనంతరం విశ్వకర్మ సంఘం సభ్యులు మాట్లాడుతూ నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని,అమ్మవారికి చేసే సేవలో ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,తాండ స్వామి గౌడ్,విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నర్మెట కేజీబీవీలో

# ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**నంగునూరు, జూలై 11(ప్రజా జ్యోతి):-**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అటెండర్, నైట్ వాచ్ ఉమెన్, వంట సహాయకురాలు పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని వెల్లడించారు. అటెండర్, నైట్ వాచ్ ఉమెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులు అయి ఉండాలని చెప్పారు. వంట సహాయకురాలు పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు 45 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మహిళలు అయి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు అవసరమైన విద్యార్హతలు, వయస్సు, ఇతర సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ నెల 16వ తేదీ లోపు నర్మెట కేజీబీవీ ప్రత్యేకాధికారికి నేరుగా దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎంపిక విధానం, ఇతర నిబంధనల కోసం కేజీబీవీ కార్యాలయాన్ని సంప్రదించాలని మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## ఉప సర్పంచుల సంఘం నియోజకవర్గం అధ్యక్షుడిగా కావలి బక్కప్ప

### శుభాకాంక్షలు చెప్పిన పలువురు ఉపసర్పంచులు రాజకీయ నాయకులు



**తాండూరు జులై 12 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ ఉప సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా తాండూరు మండలం సంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ కావలి బక్కప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఉప సర్పంచుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ హాజరయ్యారు. అనంతరం నియోజకవర్గం అధ్యక్షుడు కావలి బక్కప్పకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఉప సర్పంచులు అందరు కూడా సమన్వయంతో ముందుకు వెళుతూ అభివృద్ధికి సహకరిస్తూనే ఉపసర్పంచ్ల సమస్యల కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం నియోజకవర్గం ఉప సర్పంచ్ అధ్యక్షుడు బక్కప్ప మాట్లాడుతూ తన పైన నమ్మకంతో తాండూర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన పైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ అందరి సహాయ సహకారాలు తీసుకుని ముందుకు వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షురాలు వై కవిత జగదీష్, విష్ణువర్ధన్ రెడ్డి, జర్నప్ప, బసంతు, ప్రవీణ్ కుమార్, పప్పీ, సువర్ణ, వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు ఉన్నారు.

## 16 రోజులుగా భూభారతి రిజిస్ట్రేషన్లు బంద్

- రైతులు తీవ్ర ఇబ్బందుల్లో
- తక్షణమే సేవలు పునరుద్ధరించాలి.. లేకపోతే ఆందోళనలు తప్పవు: సిపిఎం



**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా గత 16 రోజులుగా భూభారతి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోవడంతో రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం పరిగి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూముల క్రయవిక్రయాలు నిలిచిపోవడంతో రైతులు పెట్టుబడులు, వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు, పెళ్లిళ్ల వంటి అత్యవసర అవసరాలకు నిధులు సమకూర్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిగి, దోమ, కులకచర్ల, పూడూర్ మండలాలతో పాటు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోవడంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ జాప్యానికి కారణాలను వెల్లడించి, రిజిస్ట్రేషన్లను యుద్ధప్రాతిపదికన వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. (ఆషాఢ మాసం ముగిసి శ్రావణ మాసంలో జరగనున్న పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు అవసరమైన నిధులు అందక రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే బాధిత రైతులతో కలిసి నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుగ్గప్ప, నాయకులు ఎండీ హబీబ్, సత్యయ్య, లాలయ్య, చంద్రయ్య, మహబూబ్, చీమ్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతీ ఓటరు పాల్గొని విజయవంతం చేయాలి

### కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్





**శేరిలింగంపల్లి, జూలై 12 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లిఅసెంబ్లీ,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో,ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా గంగారాం గ్రామం,ఇంజనీర్ ఎంక్లేవ్,హుడా కాలనీ, నిర్మలా అపార్ట్ మెంట్ గంగారాం బస్తీ దవాఖాన లో ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమంతో పాటు, ప్రతి కుటుంబం ఫారమ్‌లను సరైన విధంగా ఎలా నింపాలనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది,స్థానిక బస్తీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, బి ఎల్ ఓ అధికారులు మరియు భారతీయ జనతా పార్టీ బి ఎల్ ఓ-2 ప్రతినిధులతో కలిసి పాల్గొని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన సూచనలు అవగాహన కల్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ ఉపాధ్యక్షులు రాజు యాదవ్ , బీజేపీ నాయకులు శేఖర్ ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,స్వామి,బీజేపీ యువ మోర్చా హఫీజ్ పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఇతరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

### మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి




**తాండూరు, జులై 12 ప్రజాజ్యోతి :** తాండూరు పట్ట ణంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటర్ల నమోదు ప్రక్రియను స్థానిక బిఎల్ఓల సహకారంతో పూర్తిచేసేందుకు స్థానిక రాజకీయ నాయకులు సహకరించాలని సూచించారు. పట్టణంలోని బూత్ నంబర్ 143లో ఉన్న ఓటర్ల నమోదు ప్రక్రియను పారిదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు భద్రేశ్వర్, పలువురు రాజకీయ నాయకులు బిఎల్వోలు, బిఎల్ఎలు ఉన్నారు.

## ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు





- పీఎస్-214 సిద్ధార్థ స్కూల్ ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ వద్ద ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ
- యువకుల సేవలను అభినందించిన కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్

**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లలో భాగంగా 13వ వార్డు పరిధిలోని పీఎస్-214 సిద్ధార్థ స్కూల్ వద్ద ఆదివారం ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ పాల్గొని ప్రజల నుంచి ఫారాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు హెల్ప్ డెస్క్‌లను సందర్శిస్తే అక్కడే సహాయం అందించి ఫారాలను పూర్తి చేయిస్తారని తెలిపారు. ఓటరు నమోదు, సవరణలు లేదా ఇతర సందేహాలపై నేరుగా బీఎల్‌వోలను సంప్రదించాలని కోరారు. 13వ వార్డు కాలనీలోని యువకులు ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను కాలనీవాసులు సక్రమంగా నింపేందుకు సహకరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కౌన్సిలర్ అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి తోపాటు యూసుఫ్ భాయ్, అంజద్, ఇసాక్ టీచర్, రఫీ, శ్రీకాంత్, ఉమర్ తదితర యువకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మున్సిపాలిటీలో డబుల్ ఓట్లపై విచారణ జరపాలి : ముకుంద నాగేశ్వర్



**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలో డబుల్ ఓట్ల అంశంపై సమగ్ర విచారణ చేపట్టి, చట్ట విరుద్ధంగా రెండు చోట్ల ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించిన వారిపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రెండు చోట్ల ఓటు ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పరిగి మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలో గణనీయ సంఖ్యలో డబుల్ ఓట్లు ఉన్నాయని, వీరిలో కొందరు రెండు చోట్ల ఓటు హక్కు వినియోగించి ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపినట్లు ఆరోపించారు. గ్రామపంచాయతీ, మున్సిపల్, శాసనసభ ఓటరు జాబితాలను పరస్పరం పోల్చి పరిశీలిస్తే డబుల్ ఓట్ల వివరాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఇంటింటి సర్వేలు, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా కూడా వాస్తవ పరిస్థితులు బయటపడతాయని పేర్కొన్నారు. డబుల్ ఓట్లు వేసిన వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అవసరమైతే పరిగి మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష జరిపి తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. అదేవిధంగా, దేశవ్యాప్తంగా ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండేలా నిబంధనలను మరింత కట్టుదిట్టం చేయాలని, ఓటరు నమోదులో పారదర్శకత పెంచే విధంగా సంస్కరణలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉప సర్పంచ్ల సంఘం తాండూరు మండల అధ్యక్షురాలుగా యేన్నెం కవిత





**తాండూరు జులై 12 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షురాలుగా వీరారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ యెన్నం కవిత జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా ఓగిపూర్ ఉప సర్పంచ్ కే విష్ణు వర్ధన్ రెడ్డి,గౌతాపూర్ ఉపసర్పంచ్ ఇంద్రజ, మండల ఉపాధ్యక్షులు గా బెల్కటూరు ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్,మిట్టబాస్పల్లి ఉప సర్పంచ్ బసంత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా లంబాడీ రమేష్, రాజు,ప్రధాన కార్యదర్శకులు గుంతబాష్పల్లి ఉప సర్పంచ్ సజ్జాత్ పటేల్, సిరిగిరిపేట ఉప సర్పంచ్ టీ పప్పి, కార్యద ర్శులు బాల రాజు, శ్రీనివాస్,సలహా ధారులుగా వీరిశెట్టిపల్లి ఉపస ర్పంచ్ సువర్ణ,హేమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉపసర్పంశు ల సంఘం అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉపసర్పంచ్లుల సంగం మండల అధ్యక్షుడుగా ఎన్నుకు న్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ తెలిపారు. అదేవిధంగా ఉప సర్పంచ్ల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు తదితరు లు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ పురోగతి





- మున్సిపాలిటీ, సోందేపూర్, చిట్యాల్ కేంద్రాల తనిఖీలో ఈఆర్ఓ వాసుచంద్ర ఆదేశాలు
- పరిగి నియోజకవర్గంలో 37.50 శాతం గణన పత్రాల డిజిటలైజేషన్ పూర్తి

**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి) :** 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా గణన పత్రాల (ఈఎఫ్) డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఈఆర్ఓ, ఆర్డీఓ వాసుచంద్ర బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను ఆదేశించారు. ఆదివారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు 222, 212తో పాటు పరిగి రూరల్ సోందేపూర్, చిట్యాల్ గ్రామంలోని పోలింగ్ కేంద్రం 246ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షించిన ఆయన, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ల నుంచి స్వీకరించిన గణన పత్రాలను వేగంగా డిజిటలైజ్ చేసి, ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూలై 12 సాయంత్రం 6 గంటల నాటికి 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించి 2,76,095 గణన పత్రాలు పంపిణీ చేయగా, ఇది 99.94 శాతంగా నమోదైంది. ఇప్పటివరకు 1,03,610 గణన పత్రాలు డిజిటలైజ్ చేయబడగా, డిజిటలైజేషన్ శాతం 37.50కు చేరింది. మండలాల వారీగా పరిశీలిస్తే పూడూర్ మండలం 43.35 శాతం డిజిటలైజేషన్‌తో ముందంజలో ఉండగా, చౌడాపూర్ 40.21 శాతం, పరిగి 38.89 శాతం, దోమ 36.50 శాతం, కుల్కచెర్ల 35.80 శాతం, గండీడ్ 34.31 శాతం, మహమ్మదాబాద్ 31.41 శాతంతో కొనసాగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 305 మంది బీఎల్ఓలు విధులు నిర్వహిస్తుండగా, ఓటర్ల నుంచి స్వీకరించిన ఫారాల పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఈఆర్ఓ వాసుచంద్ర ఆదేశించారు.

## ఇందిరమ్మ రాజ్యంలోని ఇంటింట సౌభాగ్యం





- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్

**కొత్తూర్ జులై 12 (ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో అలాగే తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాహితి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జనార్దన్ చారి,సర్పంచులు కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం,గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్,నవీన్ చారి, చిలకమ్మరి నరసింహ,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తుప్పర రమేష్,శివకుమార్ గౌడ్,కొండా శ్రీను,జగన్ గౌడ్,చింత సాయి తేజశ్వర్,నరసింహ గౌడ్,సురేష్, గాని,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, జూలై 12 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్... నెహ్రూనగర్ లో స్థానిక నాయకులు దేవులపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేద మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేద మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం.డి అరవింద్ రెడ్డి, డాక్టర్ పూర్ణిమ, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, నర్సింహా,హరి, ప్రదీప్, మహేందర్ సింగ్,రవీందర్, సైదులు యాదవ్, సలీం,సల్మాన్, షైబాజ్,రవీందర్,రఘు,సూరి, రాజేష్, వినయ్, నాందేవ్, హాస్పిటల్ వైద్య సిబ్బంది స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఎస్ఐఆర్ హెల్ప్ క్యాంప్ సేవలు

- 6, 8వ వార్డుల్లో విస్తృత అవగాహన



**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 6వ మరియు 8వ వార్డులలో ఆదివారం ఓటర్ల కోసం హెల్ప్ క్యాంప్ నిర్వహించారు. కౌన్సిలర్లు యూసుఫ్, హబీబ్ ఉనిస ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆర్డీఓ వాసుచంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ మల్లేష్, ఎంఆర్ఓ వెంకటేశ్వరి ఆదేశాల మేరకు జరిగింది. బూత్ నంబర్లు 222, 225 పరిధిలోని ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్, తుంకలగడ్డ, కృష్ణమ్మగుడి తండా ప్రాంతాల్లో ఓటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, గణన పత్రాల (ఎన్యుమరేషన్ ఫారాలు) సమర్పణ, డిజిటలైజేషన్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎలాంటి సందేహాలున్నా హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యురాలు కమల ఆనంద్, బీఎల్ఏలు, బీఎల్ఓలు, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోని ఇంటింట సౌభాగ్యం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్



**కొత్తూర్ జులై 12 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో అలాగే తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాహితి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జనార్దన్ చారి,సర్పంచులు కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం,గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్,నవీన్ చారి, చిలకమ్మరి నరసింహ,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తుప్పర రమేష్,శివకుమార్ గౌడ్,కొండా శ్రీను,జగన్ గౌడ్,చింత సాయి తేజశ్వర్,నరసింహ గౌడ్,సురేష్, గాని,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నక్క అనిల్

మల్యాల, జులై 12 , ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలో మల్యాల మండలానికి చెందిన ఒక వ్యక్తికి ప్రాధాన్యమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి . మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామానికి చెందిన నక్క అనిల్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఇట్టి విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబె ట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్ర భుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకె






ళ్లేందుకు కృషి చేస్తానని నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నక్క అనిల్ తెలిపారు .నక్క అనిల్ నియామకం పట్ల మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో కేటీఆర్ గారి తనయుడు హిమాన్షు జన్మదిన వేడుకలు

గంభీరావుపేట జూలై 12 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కేక్ కట్ చేయించి వారికి బ్రెడ్డు మరియు పండ్ల పంపిణీ చేసి వారితో కలిసి మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కుమారుడు హిమాన్షు జన్మదిన వేడుకలు ఆదివారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని హిమాన్షు గారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో . మాజీ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, మాజీ మండల అధ్యక్షులు కలకుంట్ల కిషన్ రావు, వార్డు సభ్యులు కరువారి శంకర్ , మాజీ ఎంపిటిసి చిట్టెంపెల్లి రాజు, యూత్ నాయకులు చిట్టెంపెల్లి బిక్షపతి పటేల్ ,దేశవేని శ్రీకాంత్ ,ఇరిగి సందీప్, మైనార్టీ నాయకులు ఎండి మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాధలో శ్రీ పెద్దమ్మ-పెద్దిరాజుల ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గంభీరావుపేట జూలై 12 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజుల కుల దైవం శ్రీ పెద్దమ్మ–పెద్దిరాజుల ఆలయ నిర్మాణానికి ఆదివారం రోజున భూమిపూజ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. భూమిపూజ



కార్యక్రమం లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్స హన్మాండ్లు హాజరైనారు,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పర్స హన్మాండ్లు మాట్లాడుతూ, స్వంత గ్రామం లో పెద్దమ్మ గుడి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు,కృప తో పెద్దమ్మ గుడి నిర్మాణం తొందరగా పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీగాధ మాజీ ఎంపీటీసీ పర్స స్నేహలత ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పర్స శ్రీనివాస్,మండల అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్,నాయకులు పర్స రవి,పర్స నారాయణ,పర్స చంద్రయ్య,పర్స మైసయ్య తదితరులు పాల్గొన్నారు,

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు గర్హనీయం

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, జులై 12 (ప్రజా జ్యోతి):
పంట పొలాలకు నీళ్లు ఇవ్వమని అడిగితే రక్తార్పణం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండిపడ్డారు. తాను ముఖ్యమంత్రిని అన్న విషయాన్ని పూర్తిగా మరచిపోయి మాట్లాడుతున్నారని, హింసను ప్రేరేపించేలా మాట్లాడడం గర్హనీయమని అన్నారు. బాధ్యత కలిగిన సీఎం హోదాలో ఉంటూ హోం శాఖ బాధ్యతలు కూడా చూస్తూ ఇలా మాట్లాడితే ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఎన్నికల హామీలను అమలు చేయలేక, పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని విమర్శించారు. క్షేత్రస్థాయిలో పార్టీకి దారుణమైన పరిస్థితి ఉందనే నిజం తెలిపోవ డంతో ఏం చేయాలో అర్థం కాక రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని అన్నారు.



ప్రాణహిత నీళ్లు దిగువకు వృధాగా వెళుతున్నాయని, వాటిని ఎత్తిపోయ మని కేటీఆర్, హరీష్ రావు మాట్లాడితే సీఎం మాత్రం దూషణల పర్వాన్ని ఎంచుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ను పట్టుకొని నోటికొచ్చినట్టు మాట్లాడడమేనా రాష్ట్రాన్ని పాలించడం అంటే అని ప్రశ్నించారు. రాజకీయ దురుద్దేశంతో నీటిని ఎత్తిపోయ కుండా రైతులను ఆగం చేస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ నేతలను దూషించి వికృత ఆనందం పొందడం పక్కనపెట్టి రైతులకు సాగు నీరు ఇచ్చే అంశంపై సీఎం దృష్టి పెట్టాలని సూచించారు.

# కన్నెపల్లి మోటార్లు వెంటనే ప్రారంభించాలి:

- రైతుల కోసం రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోవాలి
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్ బ్యూరో, జులై 12( ప్రజాజ్యోతి ) రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను వెంటనే ప్రారంభించి గోదావరి జలాలను రిజర్వాయర్లకు తరలించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలోని తారక్ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పంటలు వేయాలా వద్దా అనే ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి నీటి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను ప్రారంభించాలంటూ రిటైర్ట్ ఇంజనీర్లు చేసిన సూచనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. రిటైర్డ్ ఇంజనీర్ల సూచనలను గౌరవించాల్సింది పోయి వారిపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. సాంకేతిక అంశాలపై ప్రభుత్వం సంబంధిత నిపుణులతో వివరణ ఇప్పించాల్సి ఉండగా, సలహాలు ఇచ్చిన వారిని అవమానించడం బాధ్యతారా హిత్యమని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద నీటిని నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయే అవకాశం ఉందని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మేడిగడ్డ నుంచి సుమారు 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నెపల్లి ద్వారా ఎల్లంపల్లి, మానేరు వంటి రిజర్వాయర్లకు నీటిని తరలించి రైతులకు ఉపయోగపడేలా చేయవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన ఆరోపణల కారణంగానే ఇప్పుడు పంపులను ప్రారంభించేందుకు వెనుకాడుతోందని ఆరోపించారు. ఏడు జిల్లాల్లో సుమారు 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని గుర్తు చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (NDSA) నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేపట్టవ చ్చని, కుంగిన పిల్లర్‌కు సంబంధించిన పనులకు పరిమిత వ్యయంతోనే పరిష్కారం సాధ్యమని తెలిపారు. నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ కూడా మరమ్మతులకు




సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో ఇరిగేషన్ ఇంజనీర్లు, జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని, అలాంటి వారిని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను ప్రారంభించి జలాశయాలను నింపాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, ముత్యాల బలరాం రెడ్డి, ఏలేటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ కార్పొరేషన్,జూలై 12(ప్రజా జ్యోతి ):-
నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ నగరంలోని 1వ డివిజన్ హనుమాన్ నగర్‌లో ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద 12.80 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పారిశుద్ధ్య సదుపాయాలు తదితర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడు తున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన రహదారులు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవే క్షించాలని సూచించారు. ప్రజల సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి కొనసాగుతుం దని మేయర్ అన్నారు.



అనంతరం స్థానిక ప్రజలు తమ డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ నగర మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి భారీ అపర్ణ జితేందర్,26 వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ,ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, డివిజన్ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తన శరీరంపై" బండి" పచ్చ ముద్ర

- బండి సంజయ్ పై అభిమానం చాటుకున్న కార్యకర్త
- బర్త్డే గిఫ్ట్ గా పచ్చబొట్టు వేయించుకున్న మహేష్

మల్యాల, జులై 12, ప్రజా జ్యోతి :
తన అభిమాన నాయకుడికి పుట్టినరోజు సందర్భంగా ఒక మంచి కానుకను ఇవ్వాలనుకున్న బీజేపీ కార్యకర్త తన శరీరంపై "బండి "పచ్చ ముద్రను వేయించుకొని తన అచంచల అభిమానాన్ని చాటుకున్నాడు. కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలనుకున్న బిజెపి కార్యకర్త లంబడి పెల్లి గ్రామం మల్యాల మండలానికి చెందిన దూస మహేష్ తండ్రి రాజయ్య బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా బండి సంజయ్ ఫోటోను తన శరీరంపై పచ్చ బొట్టు వేయించుకొని బండి సంజయ్ కు పుట్టినరోజు కానుగా అందించినట్లు మహేష్ తెలిపారు. తాను పచ్చబొట్టు వేయించుకుంటున్న సమయంలో తీసిన వీడియోను బండి సంజయ్ కి పంపి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఒక సాధారణ కార్పొరేట్ స్థాయి నుంచి కేంద్ర హోంశాఖ సహాయక మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ అంటే తనకు ఏలలేని అభిమానమని ఆయన తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి హోదాలో ఉంటూ తనను నమ్మిన పోరుగడ్డ ఉమ్మడి కరీంనగర్ కు కేంద్రం నిధులను మళ్లిస్తూ కరీంనగర్ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆయన తెలిపారు. మల్యాల ఎక్స్ రోడ్ నుండి కాచారం వరకు డబుల్ లైన్ తో తారు రోడ్డు, ఆర్నకొండ నుండి మల్యాల ఎక్స్ రోడ్ వరకు డబుల్ తారు రోడ్డు, కరీంనగర్ నుండి జగిత్యాల వరకు ఫోర్ లైన్ అనుమతికి బండి సంజయ్ ఎంతగానో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. కుల సంఘ భవనాలకు నిధులు, కేటాయిస్తూ త్రాగునీటి కొరకై బోర్లు వేయించారని, మోదీ కానుకగా పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు సైకిల్ అందిస్తున్నారని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న బండి సంజయ్ తన అభిమానాన్ని చురగొన్నారని ఆయన తెలిపారు. బండి సంజయ్



ఎదుగుదలను ఓర్చుకోలేని కొంతమంది బండి సంజయ్ పై తన కుటుంబం పై ఎలాంటి ఎత్తుగడలు వేసినా తనలాంటి అభిమానులు ఉన్నంతవరకు బండి సంజయ్ కి ఎలాంటి ఆపద రాదని మహేష్ అన్నారు. తను త్వరలోనే బండి సంజయ్ ని కలిసి తన చెయ్యి పై వేయించుకున్న పచ్చబొట్టును చూపిస్తానని బిజెపి కార్యవర్గ సభ్యుడు మహేష్ తెలిపారు.



## ప్రభుత్వ పనితీరే కాంగ్రెస్‌కు బలం

- కొడిమ్యాలలో ఉపసర్పంచులు సహా పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరిక
- ప్రజల విశ్వాసమే చేరికలకు కారణమన్న ఎమ్మెల్యే

కొడిమ్యాల, జూలై 12,(ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలపై ప్రజల్లో విశ్వాసం పెరగడంతో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కొండాపురం, నర్సింలపల్లె గ్రామాల ఉపసర్పంచ్‌లు గుండు రాజ్‌కుమార్, నరేష్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత, గ్రామీణాభివృ ద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసమే పార్టీలో చేరికలకు కారణమని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగ రావు, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కడారి మల్లేశం,ఏయంసి వైస్ చైర్మన్ రాజేష్, సర్పంచ్ సామంతుల గంగవ్వ, అధ్యక్షుడు గోగూరి భూషణ్‌రెడ్డి, నాయకులు నారాయణ గౌడ్,ముత్యం శంకర్, గోల్కొండ రాజు, అజయ్ గౌడ్, సామంతుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ ఎస్సీ కాలనీ స్మశాన వాటికలో బోరు మోటార్ వైర్ చోరీ.

శంకరపట్నం జులై 12 (ప్రజా జ్యోతి)
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ శివారులోని ఎస్సీ కాలనీ స్మశాన వాటికలో ఉన్న బోరు మోటార్‌లోని రాగి వైర్‌ను దొంగలు కత్తిరించి ఎత్తుకెళ్లారు
స్మశాన వాటికలో తాగునీటి కోసం గత సంవత్సరం ప్రభుత్వ నిధులతో వేసిన బోరు వేసి సర్పంచ్ పూదరీ రాజు మోటార్, స్టార్టర్, వైర్లు అమర్చారు. రోజూ వచ్చే వారు, కడసారి కర్మలు చేసే వారు ఈ బోరు నీటిని వినియోగిస్తున్నారు.
స్మశానానికి వచ్చిన గ్రామస్తులు బోరు మోటార్ వైర్లు తెగిపడి ఉండడం గమనించి సర్పంచ్ కు సమాచారం ఇచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళ స్మశానానికి వచ్చి మోటార్ నుండి సుమారు 80 మీటర్ల వైర్‌ను కత్తిరించి తీసుకెళ్లినట్లు అనుమానిస్తున్నారు.
సర్పంచ్ మాట్లాడుతూ స్మశానంలో కూడా దొంగలు పడ్డారు. ఇది చాలా బాధాకరం. స్థానికులు మాట్లాడుతూ రాత్రి స్మశానం దగ్గర లైట్లు లేవు. సీసీ కెమెరాలు లేవు. ఇదే అదనుగా దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. గ్రామంలో రోజు రోజుకు చోరీలు పెరిగిపోతు న్నాయి. పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి అని డిమాండ్ చేశారు.



## చలాన్ల మాటున 'కలెక్షన్' దందా..?

- కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో 'క్యాష్' కలకలం..!
- స్పెషల్ డ్రైవ్‌ల పేరుతో భారీ వసూళ్ల ఆరోపణలు
- ఎస్సై, కానిస్టేబుళ్ల వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టి

కరీంనగర్ క్రైం, జూలై 12, (ప్రజాజ్యోతి):
ప్రజల రక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం పనిచేయాల్సిన ట్రాఫిక్ పోలీస్ విభాగంలోనే అవినీతి ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకోవాల్సిన కొందరు సిబ్బంది.. స్పెషల్ డ్రైవ్‌లను ఆదాయ మార్గాలుగా మార్చుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కొంతకాలంగా జరుగుతున్న వ్యవహారాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**స్పెషల్ డ్రైవ్ పేరుతో వసూళ్ల దందా?**

ట్రాఫిక్ పోలీసులు నిర్వహించే ప్రత్యేక తనిఖీల్లో వాహనాలను పెద్ద ఎత్తున




నిలిపివేసి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే కొన్ని సందర్భాల్లో నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాల్సి ఉండగా,వాహనదారుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన పత్రాల తనిఖీలు, ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనల పేరుతో కొందరు వాహనదారులపై ఒత్తిడి తెచ్చి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.దీంతో ట్రాఫిక్ తనిఖీల తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**130 కేసుల్లో భారీ మొత్తాలు?**

గత కొంతకాలంలో నమోదైన సుమారు 130 కేసుల్లో రూ.30 లక్షలకు పైగా వసూలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది.ప్రత్యేక డ్రైవ్ కేసుల్లో ఒక్కో కేసుకు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇలా 130 కేసుల్లో భారీగా డబ్బులు వసూలైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంలో అసలు ఎంత మొత్తం వసూలైంది? ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి ప్రమేయం ఉంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**కేసులు.. చలాన్లు.. వసూళ్లపై ఆరా...**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలు, ఈ–చలాన్ ప్రక్రియ, జరిమానాల నమోదు, స్పెషల్ డ్రైవ్‌లలో పాల్గొన్న సిబ్బంది వివరాలను పరిశీలిస్తే పూర్తి వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.ప్రతి కేసు నమోదు నుంచి జరిమానా చెల్లింపు వరకు పారదర్శకత ఉండాలని, ఎక్కడైనా అవకతవకలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎవరికి వాటా? అనే చర్చ...**


ఈ వ్యవహారంలో కొందరు సిబ్బంది పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఒక ఎస్సైతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక హెడ్ కానిస్టేబుల్ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయితే ఆరోపణలు వాస్తవమా? కాదా? అనేది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

**ఉన్నతాధికారుల దృష్టికి వ్యవహారం...**

ట్రాఫిక్ విభాగంలో వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.గతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌ల వివరాలు, కేసుల నమోదు విధానం, వసూళ్లపై అంతర్గతంగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి ప్రజల నుంచి జరిమానాల రూపంలో వసూలయ్యే ప్రతి రూపాయి ప్రభుత్వ ఖాతాకు చేరాల్సి ఉంటుంది. కానీ కొందరు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవస్థకు చెడ్డపేరు రావడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతు న్నారు.ట్రాఫిక్ శాఖపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే పారదర్శక వ్యవస్థ అవసరమని, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.ఇప్పటికే ఈ ఆరోపణలు ట్రాఫిక్ విభాగంలో చర్చనీ యాంశంగా మారగా.. అధికారుల విచారణలో బయటపడే నిజాలు ఏమిటన్నది ఆసక్తిగా మారింది.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

తిమ్మాపూర్ జూలై 12 ( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని,గ్రామ ప్రజలపై ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా ఉండాలని సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలోని దేవతలకు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం, వరదపాశం పోసే కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజలు దేవతలకు జాలాభిషేకం చేసి, వర్షాలు రావాలని ప్రజలు సుభిక్షం, ఉండాలని వ్యవసాయాభివృద్ధి కోరుకుంటు న్నారు అనంతరం గ్రామ ప్రజలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కోరేపు లింగారెడ్డి,ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని శంకరయ్య,తాళ్లపెల్లి శ్రీనివాస్,కొత్రి వంశీ,బావండ్ల ప్రవీణ్, గోనెల లక్ష్మి సది,బోయిని సంగీత సతీష్,బోయిని లావణ్య సతీష్,కనపర్తి చంద్రశేఖర్, డైరెక్టర్ తమ్మన్నావేణి రాములు మాజీ కోప్షన్ సభ్యురాలు బీరం మహేశ్వరి,ఆలయ చైర్మన్ రొండ్ల రాజేశ్వర్ రెడ్డి,నాయకులు బొమ్మగాని నారాయణ,గొల్లపెల్లి మల్లేశం,చక్రం ఎల్లయ్య, బుర్ర అంజయ్య, యట రమణారెడ్డి గుర్రాల మధు, చందా వీరేశం,కాల్వ కనుకయ్య పోతుగంటి గణేష్,గ్రామ పెద్దలు రైతులు,మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సింగరేణి పివిఎన్ఆర్ కాలనీలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

– ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి జూలై12 (ప్రజాజ్యోతి)** సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్.ఆర్.కాలనీలోని క్వార్టర్స్‌లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు స్థానిక జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌ను ఆదివారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,క్వార్టర్స్‌లో ట్యాపుల లీకేజీలు, సింక్‌లు,వాష్ బేసిన్‌ల లీకేజీ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టి నివాసితులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, పి.వి.ఎన్.ఆర్. కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ వైరింగ్ పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నందున వాటిని తక్షణమే పూర్తి చేసి, కార్మికుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.కాలనీలో పార్క్, ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్ తదితర మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షట్రాక్ బాబు, ఫిట్ సెక్రటరీలు సీతారామరాజు,అశోక్, రత్న, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో
## పాల్గొన్న సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి



**కందుకూరు జూలై12 (ప్రజాజ్యోతి)** కందుకూరు గ్రామం లో బూరుగు ప్రవళిక, పృథ్వి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నారావు, ఏ ఏం సి వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి,సొసైటీ అధ్యక్షులు గొర్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్లి జగన్మోహన్ రావు,బూరుగు రవి,కందుకూరు గ్రామం ఇందిరమ్మ కమిటీ,కాంగ్రెస్ కమిటీ కందుకూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి భరోసా యాత్ర ను విజయంతం చేయండి



**నేలకొండపల్లి, జులై 12 ప్రజా జ్యోతి :** సింగరేణి భరోసా యాత్ర ను విజయవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు... సింగరేణి కార్మికుల భవిష్యత్ కోసం వారి భద్రత కోసం భరోసా కల్పించేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. సోమవారంకేంద్ర మంత్రి కిషన్రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్రావు లు చేపట్టిన భరోసా యాత్ర కు అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఉదయం 7 గంటలకు నాయకనగూడెం టోల్ గేట్ వద్ద వారి కి స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున రావా సూచించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ, భద్రత పారదర్శక పరిపాలన, బొగ్గు పరిశ్రమ అభివృద్ధి తెలంగాణ ప్రజలు ఆకాంక్ష అన్నారు. కార్మికుల కు అండగా నిలుస్తూ.. వారి సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. సింగరేణి బలోపేతం కోసం సాగే ఈ యాత్రలో ప్రతీ ఒక్కరూ కదలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయుకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్యనారాయణ, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా
## కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ముస్తఫా



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.ముస్తఫా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల ఎదుర్కొంటున్న పలు సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం సామాజికవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్య (ఫ్రీ ఎడ్యుకేషన్) అందించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ముస్లింల శుభకార్యాల కోసం అత్యాధునిక షాదీఖానాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.ముస్లింల దహన సంస్కారాల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు కొత్త కబరస్థాన్‌ల ఏర్పాటుకు స్థలాలు, నిధులు మంజూరు చేయించాలన్నారు.కేంద్ర నిధులతో ఈ సౌకర్యాలన్నీ కల్పించి మైనార్టీలను ఆదుకోవాలని ఆయన గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన గవర్నర్, కేంద్రం నుండి అవసరమైన సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎండి. ముస్తఫా చొరవను పలువురు అభినందించారు.

## దత్తాత్రేయను కలిగిన
## టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదివారం రాంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని దత్తాత్రేయ కు అందజేశారు.మీడియా రంగం, జర్నలిజం వృత్తి పరిస్థితులు, యూనియన్ కార్యకలాపాలు తదితర విషయాలపై కొద్ది సేపు చర్చించడం జరిగింది. దత్తాత్రేయ ను కలిసిన వారిలో సంఘం నాయకులు బొల్లం శ్రీనివాస్,ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

## మెదక్ నుంచి తెచ్చి చెరువు మాధారంలో
## కోస్తుండుగా 7 అడవి పందులను పట్టుకున్న పోలీసులు

- వన్యప్రాణి చట్టం ప్రకారం కేసు నమోదు








**నేలకొండపల్లి, జూలై 12 ప్రజాజ్యోతి:** అక్రమంగా అడవి పందులను తీసుకొచ్చి... మాంసం విక్రయించేందుకు సిద్ధం కాగా...సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని అదుపులోకి తీసుకుని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ నుంచి నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం కు అదివారం తెల్లవారు జామున డీసీఎం వ్యాన్ లో 7 అడవి పందులను తీసుకొచ్చారు. సూర్యాపేట జిల్లా లోని' చిలుకూరు కు చెందిన పి. నాగరాజు అనే వ్యక్తి డీసీయం లో తీసుకొచ్చారు. వాటిని కోసి విక్రయించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగానే రెండు పందులను చంపి కోయటానికి చర్యలు చేపట్టగా స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. నేలకొండపల్లి ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి ఘటనా స్థలం కు చేరుకుని వాటిని అక్రమంగా తీసుకొచ్చిన నాగరాజు ను అదుపులోకి తీసుకున్నారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వటంతో అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ కె.వీ.రామారావు, సెక్షన్ ఆఫీసర్ పి.దానియేలు లు ఘటనా స్థలం'కు చేరుకుని వాటిని పరిశీలించారు. నాగరాజు తో పాటు, చనిపోయిన రెండు పందులను, బ్రతికిన మరో ఐదు అడవి పందులను మరియు డీసీఎం వ్యాన్ ను అటవీ శాఖ కు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన వాటిని పశు సంవర్ధక శాఖ అధికారుల వద్ద పోస్టుమార్టమ్ ను నిర్వహించి కబేళారాలను దహనం చేశారు. బ్రతికిన ఐదు అడవి పందులను వెలుగుమట్ల ఫారెస్ట్ లో వదిలారు. అడవి పందులను తరలించిన నాగరాజు పై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు.

## మంగాపురంతండాలో ముత్యాలమ్మ వేడుకలు

- బోనాలు, నృత్యాలు ఆటా, పాటలతో సందడి
- బోనమెత్తిన సర్పంచ్ అశోక రాణి







**నేలకొండపల్లి, జూలై 12 ప్రజాజ్యోతి:** మండలంలోని మంగాపురంతండా లో ఆదివారం ముత్యాలమ్మ పండగ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ప్రభలు కట్టారు. మేళతాళాలతో ప్రదర్శన నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేశారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి..మొక్కులు చెల్లించుకున్నారు. బంధువులు, కుటుంబ సభ్యుల రాక తండాలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మృత్సపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ ధనావత్ నాగరాజు, రమణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా రావులపల్లి నరసింహారావు

- ఘనంగా సన్మానించిన పినపాక శాసనసభ్యులు పాయం
- పార్టీ నాపై పెట్టిన బాధ్యతను నేను నిర్వర్తిస్తానని ఘంటా ముఖంగా తెలియజేసిన రావులపల్లి



**అశ్వాపురం జులై 12 ప్రజాజ్యోతి** అశ్వాపురం మండల కేంద్రంలో నూతన ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా ఎన్నికైన రావులపల్లి నరసింహారావు ఆదివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు అధ్యక్షతన మణుగూరు కాంగ్రెస్ క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రావుల పల్లి నరసింహారావు ను ఘనంగా సన్మానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ ఇచ్చిన బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని , పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని,ఎస్సీల కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా చూస్తుందని వారు కూడా పార్టీకి అండగా ఉంటున్నారని అన్నారు. రావులపల్లి మాట్లాడుతూ, నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీ పెద్దలకు,స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మండల కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి ,మరియు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు . నా వంతుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తానని తెలుపుతూ,ఎస్సీల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల--2కు గ్రీన్ సిగ్నల్.. సింగరేణిలో విజయోత్సవాలు



**టేకులపల్లి, జూలై 12, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థకు అత్యంత కీలకమైన తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌కు కేంద్ర ప్రభుత్వం మైనింగ్ లీజ్ మంజూరు చేయడంతో కోయగూడెం ఓసీపీలో ఆదివారం విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కేవైసీ మేనేజర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, అందులోని వివరాలను చదివి వినిపించారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సహకారం, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, సింగరేణి చైర్మన్ ఆ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి నాయకత్వంలో తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజ్ లభించడం సింగరేణి సంస్థకు మరో మైలురాయని శ్రీనివాస్ పేర్కొన్నారు.తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌లో సుమారు 434 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, 300 మిలియన్ టన్నుల వెలికితీత సామర్థ్యంతో సంవత్సరానికి సుమారు 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయను న్నట్లు తెలిపారు. అనంత రం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులకు కరపత్రాలను పంపిణీ చేసి, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## సభ్యుల సంక్షేమమే ధ్యేయం

- టేకులపల్లిలో సీడ్స్, ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక




**టేకులపల్లి,జూలై 12,ప్రజాజ్యోతి:** సీడ్స్, ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ టేకులపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక ఆదివారం మండలంలోని చుక్కలబోడు రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు నర్ల సోమసుందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఐక్యంగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సభ్యుల సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సభ్యుల్లో ఎవరికైనా ప్రమాదం సంభవించినప్పుడు రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.అనంతరం టేకులపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగినేని రాఘవ, కార్యదర్శిగా భూక్య లవకుమార్, ఉపాధ్యక్షుడిగా బోప్పాల వెంకట సుబ్బారావు, కోశాధికారిగా గంగారాపు శ్రీనివాస్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సభ్యులందరినీ కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని, సభ్యుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వి. రామలింగయ్య, జిల్లా కోశాధికారి డి. నాగేశ్వరరావు, ఇల్లందు మండల అధ్యక్షుడు పి. నాగేశ్వరరావు, ఇల్లందు పీఏసీఎస్ చైర్మన్ ఎం. కృష్ణతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారి మరమ్మతులు చేపట్టాలి

- చర్ల భద్రాచలం ప్రధాన రహదారి గుంతలమయం
- బీఎస్పీ మండల అధ్యక్షుడు మోహన్‌రావు



**చర్ల, జూలై 12:(ప్రజాజ్యోతి):** చర్ల మండలం నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మండల అధ్యక్షుడు పాయల మోహన్‌రావు అన్నారు .ఆదివారం చర్ల మండల కేంద్రంలో నిర్వహించిన బీఎస్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో దోపిడీ పాలన సాగిస్తోందని విమర్శించారు. అక్రమ ఇసుక దందాను అరికట్టడంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ప్రజల సమస్యల పరిష్కారంపై చూపడం లేదని అన్నారు.చర్ల--భద్రాచలం ప్రధాన రహదారిపై భారీ ఇసుక లారీల నిరంతర రాకపోకల కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిందని తెలిపారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు.భద్రాచలం ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై స్పందించిన సందర్భాలు కనిపించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకు అందడం లేదని కొందరికే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. పేదల సంక్షేమం సామాజిక న్యాయం బహుజన రాజ్యాధికారం ద్వారానే సాధ్యమవుతుందని ఆయన అన్నారు .ఈ సమావేశంలో ధ్రువ నరసింహారావు, కాకా నరసయ్య, సోయం శ్రీమూర్తులు, కారం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఛాత్రోన్ కి గూంజ్ – విద్యార్థుల గొంతుకకు కాంగ్రెస్ అండ

కె. శైలజా రెడ్డి

హైదరాబాద్(ప్రజజ్యోతి):
దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంది. వారి కలలు సాకారం కావాలంటే నాణ్యమైన విద్య, పారదర్శక పరీక్షా విధానం, సమాన అవకాశాలు మరియు గౌరవప్రదమైన ఉపాధి అందుబాటులో ఉండాలి. కానీ ఇటీవలి కాలంలో ప్రశ్నాపత్రాల లీకులు, నియామకా



లలో జాప్యం, పెరుగుతున్న విద్యా ఖర్చులు, నిరుద్యోగం వంటి సమస్యలు లక్షలాది మంది విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత జాతీయ కాంగ్రెస్ "ఛాత్రోన్ కి గూంజ్" (– విద్యార్థుల గొంతుక) పేరుతో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి స్వరాన్ని ప్రజల ముందుకు మరియు పార్లమెంట్ వరకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారం విద్యా వ్యవస్థలో సంస్కరణలు, పరీక్షల పారదర్శకత, యువతకు ఉపాధి అవకాశాలపై జాతీయ స్థాయిలో చర్చను తీసుకు రావాలని కాంగ్రెస్ పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతమైన అంశం. ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి. ప్రతిభకు తగిన గుర్తింపు రావాలి. యువతలో నమ్మకం పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షలలో అవకతవకలు, ఉద్యోగ నియామకాలలో ఆలస్యం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి. తెలంగాణ మహిళా కాంగ్రెస్ తరఫున యువతకు, విద్యార్థులకు మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. దేశ భవిష్యత్తును నిర్మించే యువశక్తి ఆశయాలకు అండగా నిలబడటం మనందరి బాధ్యత. విద్యార్థుల గొంతుకే దేశ గొంతుక. వారి ఆశయాలు నెరవేరినప్పుడే భారతదేశం మరింత బలంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

**మొదటిపేజీ తరువాయి..**

గాలికి వదిలేసిందని ఆయన మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ గతంలో చేసిన సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో అమలు చేయకపోవడం వల్లే నేడు తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదికను అడ్డుపెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాజకీయాలను పక్కనబెట్టి, ప్రజల ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ నేత రామచందర్‌రావు సీఎం రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖతో కాళేశ్వరం పాలిటిక్స్ మరింత రసవత్తరంగా మారనున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటినా ఎన్‌డీఎస్ఏ సిఫారసులను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని రామచందర్‌రావు విమర్శించారు. రిటైర్డ్ ఇంజినీర్లు, ఇరిగేషన్ శాఖ నిపుణుల సూచనల ప్రకారం బ్యారేజీల పునరుద్ధరణ పనులను రెండేళ్లలోనే పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఆ విషయాన్ని పట్టించుకోలేదన్నారు. దీని ఫలితంగా కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని, దాదాపు 200 టీఎంసీల గోదావరి జలాలను తెలంగాణ వాడుకోలేక సముద్రం పాలు చేయాల్సి వస్తోందని



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పునరుద్ధరణ బాధ్యతను కేంద్ర కమిటీపై నెట్టేయడాన్ని తప్పుబడుతూ.. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కేవలం మార్గదర్శకాలు మాత్రమే ఇస్తుందని, పనులు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. మేడిగడ్డ బారేజ్‌లో నీటిని నిల్వ చేయకుండానే, కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసే సాంకేతిక అవకాశం ఉందని రామచందర్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేసి ఉంటే.. ప్రస్తుతం ఉత్తర తెలంగాణలో 20 నుంచి 25 లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు హైదరాబాద్ నగరానికి 10 టీఎంసీల తాగునీరు అందించే వీలుండేదన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ కమిషన్, కాళేశ్వరంపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికలను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. రాజకీయాలకు ఇది సమయం కాదని, కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడి ప్రజలకు ముఖ్యంగా ఉత్తర తెలంగాణ రైతులకు గోదావరి జలాలను అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి తాను రాసిన లేఖలో కోరారు.

# టీడబ్ల్యూజేఎఫ్... ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ సంఘానికి అనుబంధమే!

**తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు**

**జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలి**

**జూలై 13 కలెక్టరేట్, 15న ఐ అండ్ పి ఆర్ నిరసనకు టిడబ్ల్యూ జేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
జర్నలిస్టు మిత్రులారా,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ సంఘానికి అనుబంధం కాదంటూ కొందరు వ్యక్తులు కావాలనే దుష్ప్రచారం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఐఎఫ్డబ్ల్యూజే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.దివంగత కే. విక్రమ్ రావు నాయకత్వంలో బలోపేతమైన, 75 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక జర్నలిస్టుల జాతీయ సంఘం. ఐఎఫ్డబ్ల్యూజే అలాంటి జాతీయ సంఘానికి తెలంగాణలో అధికారికంగా అనుబంధంగా కొనసాగుతున్న ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మాత్రమే.2016లో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గం అధికారికంగా తీర్మానం చేసి ఐఎఫ్డబ్ల్యూజే అనుబంధాన్ని ఆమోదించింది. అప్పటి నుంచి నేటి వరకు మా సంఘం అదే అనుబంధంతో కొనసాగుతోంది. ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు.టిడబ్ల్యూజేఎఫ్ లో కీలక బాధ్యతలు నిర్వహించిన సమయంలో సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పుకుంటూ వచ్చిన కొందరు వ్యక్తులు,సంఘం లెక్కలు, నిర్వహణపై ప్రశ్నలు ఎదురవగానే వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేశారు.సంఘ రాజ్యాంగానికి విరుద్ధంగా యాక్టింగ్ ప్రెసిడెంట్ అనే పదవిని సృష్టించి,తమకు అనుకూలమైన వ్యక్తిని





నియమించుకుని సంఘాన్ని వ్యక్తిగత ఆస్తిలా నడపాలని చూశారు. చివరకు క్రమశిక్షణా చర్యల నేపథ్యంలో వారి సభ్యత్వాలు రద్దు చేయబడి,సంఘం నుంచి బహిష్కరించబడ్డారు.ఇప్పుడు అదే వ్యక్తులు టిడబ్ల్యూజేఎఫ్ కు ఐఎఫ్డబ్ల్యూజే తో సంబంధం లేదు, మరో జాతీయ సంఘంతో అనుబంధం ఏర్పాటు చేస్తున్నాం అంటూ జర్నలిస్టులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య. వ్యక్తిగత ప్రయోజనాల కోసం జాతీయ స్థాయి సంఘం పేరును వాడుకోవడం,జర్నలిస్టులను అయోమయంలోకి నెట్టడం తగదు. టిడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ ఐఎఫ్డబ్ల్యూజే తోనే అనుబంధంగా కొనసాగుతుంది.దేశవ్యాప్తంగా ఐఎఫ్డబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగే సమావేశాలు,ఉద్యమాలు,కార్యక్రమాల్లో మా సంఘం చురుకుగా పాల్గొంటూనే ఉంటుంది.తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం పోరాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, హైదరాబాద్ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నాలు,ఆందోళనలు, నిరసనలు నిర్వహిస్తూ జర్నలిస్టుల హక్కుల కోసం గట్టిగా నిలబడుతోంది.ఇటీవల జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 150 మందికి పైగా ప్రతినిధులు అనగా రాష్ట్ర ఆఫీస్ బేరర్లు,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు హాజరై సంఘంపై తమ విశ్వాసాన్ని మరోసారి చాటి చెప్పారు. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికే ఇంత భారీ స్పందన లభిస్తే, త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభ ఎంత విజయవంతంగా జరుగుతుందో అందరూ ఊహించవచ్చు. కొందరి తప్పుడు ప్రచారాలతో మా సంఘాన్ని బలహీనపరచడం అసాధ్యం.టిడబ్ల్యూజేఎఫ్ నుంచి బహిష్కరించబడిన వ్యక్తులు విడుదల చేసే ప్రకటనలకు, సోషల్ మీడియాలో చేసే పోస్టులకు,పిలుపులకు జర్నలిస్టులు స్పందించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.ముఖ్యంగా జూలై 13న కలెక్టరేట్ల వద్ద,జూలై 15న ఐ అండ్ పి ఆర్ ఆఫీస్ వద్ద నిర్వహిస్తున్నామని ప్రకటిస్తున్న నిరసన కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కు ఎలాంటి సంబంధం లేదు.త్వరలో చట్టపరంగా,అధికారికంగా సంఘానికి సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి స్పష్టత ఇవ్వబడుతుంది. మా సంఘం బలోపేతంగా ముందుకు సాగుతుంది.జర్నలిస్టు మిత్రులు ఎలాంటి అపోహలకు గురికావద్దు,ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తరఫున విడుదలయ్యే అధికారిక ప్రకటనలు,కార్యక్రమాల వివరాలు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ పేర్లతో విడుదలైనవే అధికారికమైనవిగా పరిగణించాలి.సంఘ ఐక్యతే మా బలం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే మా లక్ష్యం ఎలాంటి దుష్ప్రచారాలు,బెదిరింపులు,కుట్రలకు పిడబ్ల్యూజేఎఫ్ వెనక్కి తగ్గదు.

# వరుస నేరాలకు పాల్పడుతు న్న ఫిర్దోష్ @ కద్దు @ కదీమ్ ఖాన్‌పై పీడీ యాక్ట్ నమోదు

**ఇప్పటివరకు 25 కేసుల్లో నిందితుడు**

**హత్య, ఇంటి చోరీలు, దొంగత నాలు, దోపిడీ, బెదిరింపులు, శారీరక దాడుల కేసుల్లో ప్రధా న నిందితుడు**

**పదేపదే నేరాలకు పాల్పడు తూ ప్రజల్లో భయాందోళ నలు సృష్టిస్తున్న నిందితుడిపై కఠిన చర్య**

**ఇప్పటికే జైలులో ఉన్న నింది తునికి పీడీ యాక్ట్ పత్రాలు**

**ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా**

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 12,( ప్రజా జ్యోతి):
ఫిర్దోష్ @ కద్దు @ కదీమ్ ఖా న్ (29) s/o గుల్ మహమ్మ ద్, బంగారి గూడ గ్రామం, ఆ దిలాబాద్ మండలం పై పిడి యాక్ట్ నమోదైంది. ఆదిలాబా ద్ జిల్లా పరిధిలో వరుసగా హ త్యలు, ఇంటి చోరీలు, దొంగత నాలు, దోపిడీలు, బెదిరింపు లు, శారీరక దాడులకు పాల్ప డుతూ ప్రజల్లో భయభ్రాంతు లు సృష్టిస్తున్న ఫిర్దోష్ @ కద్దు @ కదీమ్ ఖాన్ పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు ఆది లాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. ఆయన తె లిపిన వివరాల ప్రకారం, నింది తుడిపై ఇప్పటివరకు దాదా పు 25 కేసులు నమోదు అ య్యాయి. వీటిలో హత్య కేసు లు, ఇంటి చోరీలు, దొంగతనా లు, దోపిడీ, బలవంతపు వ సూళ్లు (ఎక్స్‌టార్షన్),





శారీరక దాడులకు సంబంధించిన కే సులు ఉన్నాయి. పలు కేసు ల్లో అరెస్టై జైలు శిక్ష అనుభ వించినప్పటికీ, విడుదల అ నంతరం తన ప్రవర్తనలో ఎ లాంటి మార్పు లేకుండా మళ్లీ నేరాలకు పాల్పడుతూ ప్రజ ల్లో భయాందోళనలు సృష్టిస్తు న్నాడు. నిందితుడిపై గతంలో ఆదిలాబాద్ వన్‌టౌన్, ఆదిలా బాద్ రూరల్, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లలో వివిధ నేరాల కు సంబంధించి కేసులు నమో దు కాగా, కొన్ని కేసుల్లో కోర్టు ద్వారా శిక్ష పడింది, మరికొన్ని కేసులు విచారణలో ఉన్నా యి. ఇటీవల కూడా వరుసగా కొత్త నేరాలకు పాల్పడిన నేప థ్యంలో, ప్రజల శాంతిభద్రతల కు ముప్పుగా మారిన అతని పై కఠిన చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఏర్పడింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉం చుకుని, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీ ఎస్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై పీడీ యా క్ట్ నమోదు చేశారు. ప్రస్తుతం జైలులో ఉన్న నిందితునికి అ క్కడే పీడీ యాక్ట్ పత్రాలను అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రూ రల్ సీఐ రహీం పాషా మాట్లా డుతూ, ప్రజల ప్రశాంత జీవ నానికి భంగం కలిగించే విధం గా పదేపదే నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామ ని తెలిపారు. నేరాలను ఏ మాత్రం ఉపేక్షించబోమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా నేర కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధ న్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# బ్యాంకాక్ పబ్‌లో భారీ అగ్ని ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

చరిత్రలో ఇటీవలి కాలంలో అత్యంత ప్రాణనష్టం కలిగిన సంఘటనల్లో ఒకటని అన్నారు. అగ్ని మొదట కట్-అవుట్ స్విచ్ దగ్గర మొదలై, ఆల్కహాల్ ఆవిరులతో వేగంగా వ్యాపించినట్లు ప్రాథమిక సమాచారం ఉందని చెప్పారు. రాత్రి సమయంలో పబ్‌లో చాలా మంది ఉండగా అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో చాలా మంది బయటకు పరుగెత్తారు. కొందరు పొగ, మంటల నుంచి తప్పించుకోవడానికి టాయిలెట్లలో దాక్కున్నారు. అక్కడే చాలా మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల్లో 18 మంది మహిళలు, 9 మంది పురుషులు ఉన్నారు. అగ్ని నియంత్రణలోకి రావడానికి సుమారు 30-35 నిమిషాలు పట్టింది. పొగ, మంటల వల్ల గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. కొందరు ఇంకా కనిపించకపోవడం వల్ల మిస్సింగ్ లిస్ట్ ఉంది.బ్యాంకాక్‌లోని బహుళ స్టేషన్ల నుంచి ఫైర్ ఫైటర్లు వచ్చి అగ్నిని అదుపు చేశారు. ఎమర్జెన్సీ రెస్పాండర్లు మృతదేహాలను బయటకు తీశారు. 63 మంది గాయపడ్డారు, వారిలో 22 మంది విషమ పరిస్థితిలో ఉన్నారు. గవర్నర్ చాడ్‌చార్ట్ సిట్టిపుంట్ కూడా స్థలానికి వచ్చి పర్యవేక్షించారు. అధికారులు నారో ఎగ్జిట్‌లు, సేఫ్టీ లోపాలను దర్యాప్తు చేస్తున్నారు. ఇది థాయిలాండ్ టూరిజం హబ్‌లో జరిగిన దురదృష్టకర సంఘటన.ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ స్థలం నుంచి మీడియాతో మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు సహాయం అందించాలని, కారణాలు దర్యాప్తు చేయాలని ఆదేశించారు. “అందరూ పొగ, మంటల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించారు కానీ బ్యాక్ సైడ్‌కు వెళ్లి టాయిలెట్లలో దాక్కున్నవారు చిక్కుకున్నారు” అని వివరించారు.

ఇది ఒక ఎలక్ట్రికల్ ఫాల్ట్ వల్ల జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు పూర్తి దర్యాప్తు చేసి, భవిష్యత్ ప్రమాదాలు నివారించే చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.ఈ సంఘటన థాయిలాండ్‌లో సేఫ్టీ స్టాండర్డ్స్, పబ్‌లలో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లపై ప్రశ్నలు లేవనెత్తింది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని ప్రకటించారు. దర్యాప్తు ఫలితాలు రావాల్సి ఉంది.



# రైతులకు నీళ్లు ఇవ్వాలన్న సోయి లేదు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రవర్తన కనిపిస్తోందని విమర్శించారు. ఝతీఅంష్ట్ర =ఖశీ జం =వఝత్ష్ట్ర =వసఎఎ।హైదరాబాద్: ఇరిగేషన్ శాఖపై కనీస అవగాహనా లేని సీఎం రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడి నవ్వులపాలు అయ్యారని బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ గేట్లు మూయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోయవచ్చునని రిటైర్డ్ ఇంజినీర్లు చెప్పినా సీఎంకు సోయి రాలేదంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్ రెడ్డితో ఎవరూ పోటీ పడలేరని, ఆయన మాటలు వింటుంటే ఒక సైకో తరహా ప్రవర్తన కనిపిస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ అంశాలపై ముఖ్యమంత్రికి కనీస అవగాహన లేదని హరీష్ రావు పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లను ఆన్ చేయవచ్చనే కనీస సోయి రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పిన తర్వాత కూడా సీఎంకు రాలేదన్నారు. ఉన్న వాస్తవాలు బయటపెడితే రిటైర్డ్ ఇంజనీర్లను జైల్లో వేస్తానని సీఎం రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుష్ప్రచారం బయటపడుతుందనే భయంతోనే నీళ్లు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. నాడు కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి, దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించారే తప్ప ఎన్నడూ రక్తం పారించే





ప్రయత్నం చేయలేదని గుర్తుచేశారు. కానీ నేడు రేవంత్ రెడ్డి మాత్రం రైతుల పక్షాన నిలబడి నీళ్లు అడిగిన వారిని కోస్తా, రక్తం పారిస్తా అనడం దారుణమని, ఇదే కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి ఉన్న తేడా అని హరీష్ రావు హితవు పలికారు.పొలాల్లో నీళ్లు పారించమంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు పారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హిట్లర్ తనకు ఆదర్శమని చెప్పుకున్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు హిట్లర్ తరహాలోనే హింసను ప్రేరేపించే హంతక భాష మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఓటమి భయంతో, తీవ్రమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నందువల్లే సీఎం ఇలాంటి బూతు భాషను అందుకుంటున్నారని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. షాబాద్‌లో ఆరుగురిని గొంతు కోసి కిరాతకంగా చంపిన ఉన్మాది రాజ్‌కుమార్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య పెద్ద తేడా ఏమీ కనిపించడం లేదని హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ‘నాకు దక్కనిది ఎవరికీ దక్కొద్దు’ అనే ఉన్మాదంతో ఆ హంతకుడు ఆరుగురిని కోడిని కోసినట్లు కోసి దారుణంగా చంపేశాడని, ఆ ఇంట్లో ఇప్పుడు మాటలు రాని, నడవలేని ఒక దివ్యాంగ అమ్మాయి మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘోర ఉదంతం జరిగితే పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు కానీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌కి కనీసం స్పందించే తీరిక లేకపోయిందని విమర్శించారు. అంతేకాకుండా, నిన్న అంత పెద్ద ఉన్మాదకాండ జరిగితే, రాష్ట్రానికి చెందిన ఓ పోలీస్ ఉన్నతాధికారి హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడుతూ టైమ్ పాస్ చేశారని, దీన్ని బట్టే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బారేజ్ గేట్ల వ్యవహారంపై గత కొంతకాలంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తీవ్ర యుద్ధం నడుస్తోంది. మేడిగడ్డ బారేజ్ పిల్లర్లు కుంగిపోవడంతో, అక్కడ నీటిని నిల్వ చేయకుండా గేట్లను తెరిచి ఉంచారు. అయితే, గేట్లు తెరిచి ఉన్నా కూడా కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయవచ్చని బీఆర్ఎస్ నేతలు, కొందరు రిటైర్డ్ ఇంజనీర్లు సూచిస్తున్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనికి భిన్నంగా వాదిస్తోంది. మోటర్లు ఆన్ చేస్తే గతంలో తాము చేసిన ఆరోపణలు అబద్ధమవుతాయనే ఉద్దేశ్యంతోనే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీరు ఇవ్వకుండా అడ్డుపడుతోందని హరీష్ రావు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు కేసీఆర్ చేసిన 11 రోజుల ఆమరణ నిరాహార దీక్షను హరీష్ రావు ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదని, కానీ ఎన్నడూ హింసను ప్రోత్సహించలేదని అన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తనను ప్రశ్నించిన వారిని, రైతులను ఉద్దేశించి “కోస్తా, రక్తం పారిస్తా” అంటూ మాట్లాడటం సరైన పద్ధతి కాదని హరీష్ రావు హితవు పలికారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967